జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 6 సంచిక 41 | హైదరాబాద్, డిసెంబరు 06 మంగళవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00



ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523


## బలవంతపు మతమార్పిడులు రాజ్యాంగ విరుద్ధం: పునరుద్ఘాటించిన సుప్రీంకోర్టు



ఢిల్లీ: బలవంతపు మత మార్పిడులు రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు పునరుద్ఘాటించింది. మత మార్పిడులను తీవ్రమైన సమస్యగా సుప్రీంకోర్టు అభివర్ణించింది. సోమవారం దీనిపై విచారించిన అత్యున్నత న్యాయస్థానం.. పిల్ మెయింటెనెన్స్‌పై అభ్యంతరాలను తిరస్కరించింది. 'ప్రతి స్వచ్ఛంద సంస్థ లేదా మంచి పనిని స్వాగతించాల్సిందే, కానీ ఉద్దేశాలను మాత్రం తనిఖీ చేయాల్సిందే..' అని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. మందులు, ఆహార ధాన్యాలు అందించి ఇతర మతాల్లోకి మారేలా ప్రజలను ప్రలోభపెట్టడం చాలా తీవ్రమైన సమస్య అని జస్టిస్ ఎంఆర్ షా అన్నారు. 'ప్రత్యేకమైన వ్యక్తులకు సహాయం చేయాలని మీరు విశ్వసిస్తే వారికి సహాయం చేయండి. అంతే కానీ అది మత మార్పిడి కోసం ఉండకూడదు. ప్రలోభపెట్టడం చాలా ప్రమాదకరమైనది. ఇది చాలా తీవ్రమైన సమస్య. మన రాజ్యాంగం ప్రాథమిక నిర్మాణానికి విరుద్ధం. భారతదేశంలో ఉండే ప్రతి ఒక్కరూ భారతదేశ సంస్కృతికి అనుగుణంగా నడుచుకోవాలి..' అని జస్టిస్ ఎంఆర్ షా అభిప్రాయం వ్యక్తం చేశారు. న్యాయమూర్తులు ఎంఆర్ షా, సీటీ రవికుమార్‌లతో కూడిన ధర్మాసనం ముందు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా హాజరై.. ఈ అంశంపై వివరణాత్మక సమాచారాన్ని అందించడానికి సమయం కావాలని విజ్ఞప్తి చేశారు. అన్ని రాష్ట్రాల నుంచి బలవంతపు మత మార్పిడులకు సంబంధించిన డాటాను సేకరిస్తున్నట్లు ఆయన కోర్టుకు విన్నవించారు. ఇందు కోసం వారం గడువు కావాలని కోర్టును కోరారు. దాంతో తదుపరి విచారణను ఈ నెల 12 కు కోర్టు వాయిదా వేసింది. బహుమతులు ఇవ్వడం, ఆర్థిక ప్రయోజనాలు చేకూర్చడం, బెదిరింపులకు దిగడం, మోసపూరితంగా ప్రలోభపెట్టడం ద్వారా జరిగే మత మార్పిడులను నియంత్రించడానికి కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్రం, రాష్ట్రాలకు దిశానిర్దేశం చేయాలని కోరుతూ ప్రముఖ న్యాయవాది అశ్విని కుమార్ ఉపాధ్యాయ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. మత మార్పిడులను నిరోధించేందుకు ప్రత్యేక చట్టం చేయాలని, అలా కుదరనిపక్షంలో ఈ నేరాన్ని ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ) లో చేర్చాలని పిటిషన్‌లో ఆయన కోర్టుకు విన్నవించారు.

## అంబేద్కర్ జీవితం సదా ఆచరణీయం: కేసీఆర్



హైదరాబాద్ : ఆధిపత్య ధోరణులకు, వివక్షకు తావివ్వకుండా.. సమస్త మానవులు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో, పరస్పర గౌరవంతో పరోపకారం ఫరిడవిల్లేలా కలిసిమెలసి జీవించాలనే, వసుధైక కుటుంబ ధృక్పథాన్ని రాజ్యాంగం ద్వారా పౌర సమాజానికి అందించిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. ఈ నెల 6వ తేదీన అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన జాతికి చేసిన సేవలను సీఎం కేసీఆర్ స్మరించుకున్నారు. తాను అనుభవించిన సామాజిక వివక్షను సవాల్‌గా తీసుకుని విజయం సాధించి విశ్వమానవ సౌభ్రాతృత్వానికి దిక్సూచిగా నిలిచి, ప్రపంచ మేధావిగా ఎదిగిన అంబేద్కర్ జీవితం సదా ఆచరణీయమైనదని సీఎం అన్నారు. జీవిత పర్యంతం సామాజిక అసమానతల నిర్మూలనకు పోరాడుతూనే, అన్ని వర్గాల వారికి సమన్యాయం జరగాలనే దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్, భారతదేశ అస్తిత్వపు ప్రతీకగా సీఎం పేర్కొన్నారు. ప్రతి మనిషి ఆత్మగౌరవంతో జీవించాలనే అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ప్రభుత్వం సకల జనుల సాధికారత దిశగా కృషి చేస్తున్నదన్నారు. తర తరాలుగా సామాజిక ఆర్థిక వివక్షకు గురవుతున్న ఎస్సీ కులాల అభ్యున్నతికి కనీవినీ ఎరుగని రీతిలో అమలు చేస్తున్న 'దళితబంధు' పథకానికి ప్రేరణ, స్ఫూర్తి అంబేద్కర్ మహాశయుడేనని సీఎం అన్నారు. రాజ్యాంగంలో ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ ఏర్పాటుకు కారణమైన అంబేద్కర్ మూర్తిమత్వాన్ని విశ్వానికి చాటే దిశగా తెలంగాణ ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందని సీఎం అన్నారు. తెలంగాణ కొత్త సచివాలయానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం అని పేరు పెట్టుకున్నామన్నారు. దేశంలోనే అతిపెద్దదైన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్ర రాజధానిలో ప్రతిష్టిస్తున్నట్లు సీఎం తెలిపారు. అంబేద్కర్ ఆశయాలు, విలువలను అనుసరిస్తూ, దళిత బహుజన పేద వర్గాల అభ్యున్నతికి పాటుపడటమే ఆ మహానుభావునికి మనమిచ్చే అసలైన నివాళి అని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. అదే దిశగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు.

## సీబీఐ ఎఫ్ఐఆర్‌లో నా పేరు లేదు..

### 6న అందుబాటులో ఉండను.. : ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్: ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు సంబంధించిన కేసులో సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో తన పేరు ఎక్కడా లేదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. 'సీబీఐ తన వెబ్‌సైట్‌లో పొందుపరిచిన ఎఫ్ఐఆర్‌ను క్షుణ్ణంగా పరిశీలించాను. అందులో పేర్కొని ఉన్న నిందితుల జాబితాను చూశాను. దాంట్లో నా పేరు ఎక్కడా లేదు' అని తెలిపారు. ఈ కేసులో వివరణ కోసమే సీబీఐ ఇచ్చిన నోటీసులపై కవిత ప్రతిస్పందిస్తూ.. సీబీఐకి కేంద్ర హోం శాఖ చేసిన ఫిర్యాదు కాపీతో పాటు దాని ఆధారంగా నమోదు చేసిన ఎఫ్ఐఆర్ కాపీని తనకు అందించాలని కోరుతూ సీబీఐకి లేఖ రాసిన విషయం విధితమే.



## బన్సీలాల్‌పేట్ మెట్ల బావిని ప్రారంభించిన మంత్రి కేటీఆర్

హైదరాబాద్ :నగరంలోని బన్సీలాల్‌పేట్ మెట్ల బావిని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. నాటి వైభవాన్ని కళ్లకు కట్టేలా బావిని పునరుద్ధరించారు. ఈ బావిని 3 శతాబ్దాల క్రితం నిర్మించారు. సహిత స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఈ బావిని జీహెచ్ఎంసీ పునరుద్ధరించింది. పురాతన బావికి మరమ్మతులు చేసి ఆధునీకరించారు. దీంతో మెట్ల బావి కొత్త అందాలు సంతరించుకుంది. అనాటి చరిత్రను భవిష్యత్ తరాలకు అందించేందుకు కార్యాచరణ చేపట్టారు. శతాబ్దాల చరిత్ర ఉన్న మెట్ల బావులు మన సంస్కృతిలో భాగం. అయితే దశాబ్దాలుగా నిరాదరణకు గురై..రూపురేఖలు కోల్పోయిన వీటి పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నది తెలంగాణ ప్రభుత్వం. హైదరాబాద్ చారిత్రక వైభవానికి సజీవ సాక్ష్యాలుగా నిలిచే మెట్ల బావుల పరిరక్షణకు ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ చేపట్టి.. 'బావి'తరాలకు అందించేందుకు నడుం బిగించింది. ఇందులోభాగంగానే బల్దియా, హెచ్ఎండీఏ ప్రత్యేక చొరవతో బన్సీలాల్‌పేట మెట్ల బావి మళ్లీ జీవం పోసుకుంది. చెత్తాచెదారంతో పూడుకుపోయిన ఈ బావి పునరుద్ధరణ పనులను 2021 ఆగస్టు 15న ప్రారంభించారు. సుమారు 500 మెట్రిక్ టన్నుల వ్యర్థాలను తొలగించారు. కండ్లు చెదిరేలా పర్యాటక హంగులు కల్పించారు. విద్యుద్దీపాలు అలంకరించి.. ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు వీలుగా అంపీ థియేటర్, పూడికతీత తొలగింపు సందర్భంగా లభ్యమైన వివిధ రకాల పరికరాల ప్రదర్శన కోసం గ్యాలరీ, చక్కటి పచ్చదనంతో కూడిన గార్డెన్‌ను ఏర్పాటు చేశారు.




నా జాతి ప్రజలకు కత్తి చేతికివ్వలేదు..

ఓటు హక్కును ఆయుధంగా ఇచ్చాను...

పోరాడి రాజులౌతారో...

అమ్ముకొని, ఓడిపోయి బానిసలౌతారో

నిర్ణయం మీ చేతుల్లో ఉంది

- డాక్టర్ బి ఆర్ అంబేద్కర్

April 14th, 1891-- December 6th, 1956

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (PARS)

## గ్రామాభివృద్ధికి దివిస్ సహకారం అభినందనీయం: కాట్రేవు గ్రామ సర్పంచ్ బచ్చి రామకృష్ణ



చౌటుప్పల్ డిసెంబరు 5 (ప్రజాపాలన ప్రతినిధి) చౌటుప్పల్ మండలంలోని కాట్రేవు గ్రామంలో గల ఎంపీపీ పాఠశాల లో ఈరోజు దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ వారు 9,43,877/- అంచనా విలువతో స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణానికి గ్రామ సర్పంచ్ రామకృష్ణ చేతుల మీదగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు, గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ దివిస్ వారు స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు గ్రాంటెడ్ చేయడం చాలా సంతోష్ దాయకమని దివిస్ వారు ప్రతి సంవత్సరం స్కూల్ విద్యార్థులకు నోటుబుక్కులు పుస్తకాలు బ్యాగ్స్ మొదలైనవి అందిస్తున్నారని విద్యాభివృద్ధికి తోడుంటూ అందిస్తున్న ప్రోత్సహిస్తున్నారని కాట్రేవు గ్రామానికి సిసి రోడ్లు డ్రైనేజీలు వాటర్ సంపులు గ్రామపంచాయతీ భవనానికి స్థలం కూడా ఖరీదు చేసి అందిస్తున్నారు గ్రామంలో ఎవెన ప్లాంటేషన్కు సహాయ సహకారాలు అందిస్తున్నారు గ్రామ అభివృద్ధిలో దివిస్ వారు కీలకపాత్ర పోషిస్తున్నారని కొనియాడారు వారి సహకారం ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ యాదయ్య, గ్రామ సెక్రెటరీ జితేందర్ రెడ్డి, గ్రామ పెద్దలు కే బుచ్చయ్య, కే యాదయ్య, బచ్చి శంకర్, జి యాదయ్య, పాఠశాల ఉపాధ్యాయురాలు ఉమామహేశ్వరి, మరియు దివిస్ సిఎస్ఆర్ ఇన్చార్జ్ వెంకటరాజు, సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అశ్వాపురం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సూదిరెడ్డి గోపాలకృష్ణ రెడ్డి జన్మదిన వేడుకలు



అశ్వాపురం (ప్రజా పాలన.):ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ ఆధ్వర్యంలో..... మండల పార్టీ సీనియర్ నాయకులు సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి 53 వా జన్మదిన వేడుకలు మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించే కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన....అశ్వాపురం మండలం పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సూదిరెడ్డి సులక్షణ,వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,నియోజకవర్గం ఎస్సీ సెల్ కమిటీ అధ్యక్షులు వెన్న అశోక్ కుమార్,కందుల కృష్ణార్జునరావు,మండల ప్రచార కార్యదర్శి గడకారి రామకృష్ణ,మండల యువజన విభాగం అధ్యక్షులు గద్దల రామకృష్ణ,కాట్రాజ్ ఏడుకొండలు,తాటి వెంకటేశ్వర్లు,జక్కుల సందీప్,గుగులోతు రవి,మేడిపల్లి ప్రశాంత్,కావటి శ్రీకాంత్ యాదవ్,మల్లె సంపత్,జెన్నీ రాజశేఖర్,మద్రి రాంబాబు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ లావుడ్యా హరిరాం కు జాతీయ పురస్కారం



జన్నారం, నవంబర్ 05, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ధర్మారం తండా కు చెందిన డాక్టర్ లావుడియా హరిరా మ్ కు క్రీడారంగంలో విశిష్టమైన కృషి చేసినందుకు అభినందిస్తూ, తెలుగు వెలుగు జాతీయ విశిష్ట క్రీడారత్న గౌరవ పురస్కారము -2022 ను ఆదివారం అందుకున్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాల ( కోరుట్ల )లో ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేస్తున్న డాక్టర్ హరీరామ్ 1995 నుండి ఎంతో మంది రాష్ట్ర, జాతీయ మరియు అంతర్ విశ్వవిద్యాలయాల క్రీడాకారుల్ని తయారు చేసి, తాను కూడా వ్యాయమ విద్యలో విశేష పరిశోదనలు చేసి జాతీయ, అంతర్జాతీయంగా వ్యాయామ విద్యవారు నిర్వహించే సదస్సులలో పాల్గొన్నారని, ఎం.ఏ, ఎం.పి.ఇడి, ఎన్.ఐ.ఎస్, ఎం.ఫిల్, పి.హెచ్.డి పట్టాను అందుకొని ఉన్నత అధికారులనుండి ప్రశంసలు పొందారు. అయన సేవలను గుర్తించి తెలుగు వెలుగు సాహితీ వేదిక పదో వార్షికోత్సవ సందర్భంగా హనుమకొండ ప్రెస్ క్లబ్ లో డాక్టర్ లావుద్యా హరీరామ్ కు విశిష్ట క్రీడారత్న జాతీయ పురస్కార్ అవార్డును ఎమ్మెల్యే వినయ్ భాస్కర్, తెలుగు వెలుగు సాహితి వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వలబోజు మోహన్ రావు చేతుల మీదుగా అందజేశారు.

## మట్టి ఆరోగ్యాన్ని కాపాడితే ప్రజల ఆరోగ్యాన్ని కాపాడినట్లే: జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి



మంచిర్యాల బ్యూరో , డిసెంబర్ 5, ప్రజాపాలన :భూసార పరీక్షలు రైతులకు మరింత ప్రయోజనకరమని, మట్టి ఆరోగ్యాన్ని కాపాడితే ప్రజల ఆరోగ్యాన్ని కాపాడినట్లేనని జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి అన్నారు. సోమవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట రైతు వేదికలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రపంచ మృత్తికి (నేల) దినోత్సవం కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి కల్పనతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మట్టిని ఆరోగ్యంగా ఉంచేందుకు రైతులు కృషి చేయాలని, రసాయన ఎరువుల వినియోగం తగ్గించి శాస్త్రీయ పద్ధతిలో సేంద్రియ ఎరువులను అధికంగా వినియోగించే విధంగా వ్యవసాయ సాగు చేయాలని తెలిపారు. రసాయన ఎరువుల వినియోగంతో వచ్చే పంట వలన అనేక వ్యాధులు వస్తున్నాయని, ఆరోగ్యకరమైన ఆహారం శాస్త్రీయ వ్యవసాయ సాగులో సేంద్రియ ఎరువుల వినియోగం ద్వారా సాధ్యపడుతుందని తెలిపారు. రైతుల పంట మార్పిడి విధానం పాటించాలని, ఒకే రకమైన పంట సాగు చేస్తూ రసాయన ఎరువులు వాడటం వలన భూసారం తగ్గుతుందని, పంటలను ఎప్పటికప్పుడు మార్పులు చేయడం వలన మట్టికి, మనకు కూడా మంచిదని, మట్టి ఆరోగ్యంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. మట్టి సంరక్షణ ఎంతో ఆవశ్యకమని, నేలను రక్షించుకోవడం రైతులు బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. పశువుల పేడ, జీవ ఎరువులు, పచ్చిరొట్ట ఇతరత్రా శాస్త్రీయ పద్ధతులను అనుసరించడం ద్వారా ఆరోగ్యకరమైన పంట దిగుబడి పొంది ప్రజల ఆరోగ్యం కాపాడవచ్చని తెలిపారు. మట్టిలో పోషకాల మోతాదును తెలుసుకోవడానికి మట్టి పరీక్షలను చేయించాలని, నివేదిక ఆధారంగా ఎరువులను వినియోగించి ప్రజలకు పోషక విలువలతో కూడిన పంటను అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మార్గం రజిత, ఎ.ఈ.ఓ. ఎస్. కనుకరాజు, గుడిపేట, కర్ణమామిడి, ముల్కల్ల సర్పంచ్లు లగిశెట్టి లక్ష్మీ-రాజయ్య, కొట్టె మహేందర్, మంచాల శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూర్గంపహాడ్ మండలం ముసలమడుగు గ్రామం పంచాయతీ ఎస్సి సెల్ బి. ఆర్. ఎస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక



బూర్గంపాడు (ప్రజాపాలన. )భూర్గంపహాడ్ మండలం బి. ఆర్. ఎస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు వలదాన్ సాలయ్య అధ్యక్షతన..ముఖ్య అతిధిగా పినపాక నియోజకవర్గం బి. ఆర్. ఎస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు వెన్న అశోక్ కుమార్ గారు ఆధ్వర్యంలో.భూర్గంపహాడ్ మండలం ముసలమడుగు గ్రామశాఖ ఎస్సి సెల్ అధ్యక్షులుగా ఎల్లేలి వెంకన్న ప్రధానకార్యదర్శిగా గధమల్ల రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా రమేష్, మహిళ ఎస్సి సెల్ అధ్యక్షురాలుగా గోపి రాములమ్మ, ప్రధానకార్యదర్శిగా దుబ్బాక రత్న, ఉపాధ్యక్షులు ఉప్పలమ్మ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది..అదేవిధంగా పినపాక నియోజకవర్గం బి. ఆర్. ఎస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు వెన్న అశోక్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ..లితెలంగాణ ప్రభుత్వం దళితులు పట్ల అంకిత భావంతో దళిత బందు పథకం పెట్టి పది లక్షలు రూపాయలు ఇచ్చి దళితులు ఆర్థికంగా వెనకబడకుండా ఉండాలనికీ దోహదం చేశారు అన్నారు .అదే విధంగా దేశంలో ఏ ప్రభుత్వం ప్రవేశ పెట్టలేని అనేక సంక్షేమ పథకాలు కల్యాణలక్ష్మి, షాదీముభారక్, రైతుబంధు, రైతుభీమా, 57సంవత్సరాలు నిండినవారికి పింఛన్, కెసిఆర్ కిట్, ఒంటరి మహిళ పింఛన్, మిషన్ కాకతీయ, 24 గంటల కరెంట్ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టి పేదలకు అండగా ఉంటుందన్నారు. మిషన్ భగీరథ పథకం పెట్టి ఇంటి ఇంటికీ గోదావరి నీళ్లు అందించిన ఘనత మన తెలంగాణ ముఖ్య మంత్రివర్యులు శ్రీ కెసిఆర్ అని తెలియజేయటం జరిగింది.లిపినపాక నియోజకవర్గం శాసనసభ్యులు గౌ:శ్రీ రేగా కాంతారావు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనుల గురించి మీ గ్రామంలో ప్రజలకు తెలియజేసే బాధ్యత కమిటీ వారిదే అనీ అన్నారు. మీ ఊరిలోఉన్న ప్రతి సమస్యను మన ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కారిస్తాననీ హామీ ఇవ్వటం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుడు పొడియం నరేందర్, సర్పంచ్ కుర్సం వెంకటరమణమ్మ, ఉప సర్పంచ్ వెంకన్న, సీనియర్ నాయకులు నరేష్, సహాదేవ్, గ్రామశాఖ అధ్యక్షులు, అశ్వాపురం మండలం ఎస్సి సెల్ ప్రధానకార్యదర్శి వల్లెపోగు రాము, కళ్యాణ్, వెంకటేశ్వర్లు, రాజేష్, యువజన అధ్యక్షులు, నాయకులు,గ్రామస్తులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా కేటీఆర్ మల్లారెడ్డి ఆశీర్వాదాలు తీసుకున్న మేయర్ జక్క వెంకట్ రెడ్డి



మేడిపల్లి, డిసెంబర్ 5 (ప్రజాపాలన ప్రతినిధి):పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలు మేడిపల్లిలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు,అభిమానులు మధ్య ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా వెంకట్ రెడ్డి ప్రగతి భవన్లో మంత్రివర్యులు కేటీఆర్, బోయినపల్లి క్యాంప్ కార్యాలయంలో చామకూర మల్లారెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. జరిగింది. పుట్టినరోజు సందర్భంగా ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యంగా ముందడుగు వేస్తూ ప్రతి ఒక్కరికి జూట్ బ్యాగులను అందజేయడంతో పాటు నగర ప్రజలందరూ ప్లాస్టిక్ రహిత పీర్జాదిగూడ నిర్మాణంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీ సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా చాలెంజ్లో పాల్గొని మొక్కలు నాటారు. నగర పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న 19 మంది విద్యావాలంటీర్లకు గౌరవ వేతనం అందజేశారు. అదేవిదంగా 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో మేడిపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.20 వేల మధ్యాహ్నం భోజనానికి అవసరమైన గ్యాస్ స్టవ్,వంట పాత్రలను విరాళంగా అందజేశారు.

## మంచిర్యాల జిల్లా బిజెపి ఉపాధ్యక్షులుగా బొమ్మెన హరీష్ గౌడ్



బెల్లంపల్లి డిసెంబర్ 5 ప్రజా పాలన ప్రతినిధి: మంచిర్యాల జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడిగా, నెన్నెల మండలానికి చెందిన బొమ్మెన హరీష్ గౌడ్ ను నియమించి, జిల్లా అధ్యక్షులు రఘునాధరావు నియామక పత్రాన్ని అందించినట్లు బొమ్మెన హరీష్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన సోమవారం మాట్లాడుతూ నిరంతరం ప్రజల పక్షాన ఉంటూ, ఆర్థిక సహాయాలు చేస్తూ, ప్రజలకు అండగా నిలుస్తూ, బీజేపీ పార్టీ జెండాను ప్రజల్లోకి తీసుకెల్లుతూ, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు.ఈ సందర్భంగాపార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు పెద్దపల్లి మాజీ ఎంపి గడ్డం వివేక్ వెంకట స్వామికి, జిల్లా అధ్యక్షులు ఎరబెల్లి రఘునాథ్ కు, ప్రధాన కార్యదర్శులు రాజినిష్, అందుగుల శ్రీనివాస్, మునిముంద రమేష్,కు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ధన్యవాదాలు తెలిపారు.

## ధరణి పోర్టల్ రద్దు చేయాలి



మంచిర్యాల టౌన్, ప్రజాపాలన: ధరణి పోర్టల్ రద్దు చేయాలని పోడు భూమి ,రుణమాఫీ తదితర ప్రజా సమస్యలపై ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను నిరసిస్తూ సోమవారం ఎఐసిసి, తెలంగాణ పిసిసి పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్సాగర్ రావు ,జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆధ్వర్యంలో మంచిర్యాల ఐబి లోని అంబేద్కర్ విగ్రహంకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ ప్రదర్శనగా కలెక్టర్ కార్యాలయం కు తరలి వెళ్ళి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రాన్ని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలం చెందాయని అన్నారు. తెలంగాణలో అనేక సమస్యలు తో ప్రజలు సహవాసం చేస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ధరణి పోర్టల్ వల్ల భూ యజమానులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. రుణమాఫీ, పోడు భూముల సమస్యలపై ప్రజలకు పరిష్కారం చూపడంలో పాలకులు విఫలమయ్యారని వారు దుయ్యబట్టారు. కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన విషయాన్ని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మేల్కొని ప్రజల సమస్యల పరిష్కారానికి పాటుపడాలని సూచించారు, లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తుందని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల పిసిసి సభ్యులు కొండ చంద్ర శేఖర్, కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, జెపిటిసిలు,సర్పంచ్ లు, చెన్నూరు పిసిసి సభ్యులు నూకల రమేష్, రఘునాథ్ రెడ్డి,మంచిర్యాల,చెన్నూర్ బెల్లంపల్లి నియోజకవర్గల కు చెందిన నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.


## సింగరేణి ప్రైవేటీకరణను కేంద్రం వెంటనే ఉపసంహరించుకోవాలి: ఐక్య విద్యార్థి సంఘాల డిమాండ్



మంచిర్యాల టౌన్, డిసెంబర్ 05, ప్రజాపాలన: సింగరేణి ప్రైవేటీకరణను కేంద్రం వెంటనే ఉపసంహరించుకోవాలని మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బస్ స్టాండ్ ముందు సోమవారం ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మోడీ చిత్రపటాన్ని దహనం చేశారు.ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వేలాది మంది సంస్థ ఉద్యోగుల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉందన్నారు. బొగ్గు బ్లాకుల వేలం కంపెనీ పురోగతిని దెబ్బతీస్తుందనీ దాని ప్రభావం ఉద్యోగులపై పడుతుందనీ అన్నారు. సింగరేణినీ ప్రైవేటీకరించేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని బొగ్గు బ్లాకుల వేలాన్ని కేంద్రం వెంటనే నిలిపివేసి ఎస్సిసిఎల్కు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మిడి గోపాల్, రేగుంట క్రాంతి, చేరాల వంశీ పురేళ్ళ నితీష్ సాయి,రాజేష్,ఉదయ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంఘం అభివృద్ధికి కృషి

### మండల అధ్యక్షుడు సుంకరి పెంటయ్య



ఆసిఫాబాద్ జిల్లా డిసెంబర్ 05 (ప్రజాపాలన,ప్రతినిధి,సురేష్ చారి):మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన ఆ సంఘం మండల కమిటీ అధ్యక్షుడు సుంకరి పెంటయ్య అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం స్థలం ఆవరణలో సంఘం జిల్లా నాయకుల ఆధ్వర్యంలో నూతనంగా మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా సుంకరి పెంటయ్య, ప్రధాన కార్యదర్శిగా మిట్ట తిరుపతి, కోశాధికారిగా కుందారపు గోపాల్, కాపు రైతు విభాగం మండల అధ్యక్షుడిగా గాజుల జక్కయ్య, ప్రధాన కార్యదర్శిగా గడ్డల శంకర్, కోశాధికారిగా మిట్ట పోషన్న, యువత మండల అధ్యక్షుడిగా బూసి భీమేష్, ప్రధాన కార్యదర్శిగా మామిడి శ్రీకాంత్, కోశాధికారిగా గాజుల వెంకటేష్ లతోపాటు పూర్తి కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కార్నాతం చెంద్రయ్య (ఎడవెల్లి) గడ్డల సురేష్, అడప సతీష్ (జర్నలిస్ట్) సదాశివ్, వెంకటేష్,నారాయణ, ఆశన్న, కోటేశ్వర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## యూనిఫాం పంపిణీచేసిన ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు..



తల్లాడ, డిసెంబర్ 5 (ప్రజా పాలన న్యూస్): మండలంలోని ఆశా కార్యకర్తలకు తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ఆదివారం యూనిఫాంలో పంపిణీ చేశారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారి డాక్టర్ నవ్య కాంత్ ఆధ్వర్యంలో 57 మంది ఆశ వర్కర్లకు వీటిని అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీపీ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తుందని తెలిపారు. ఆశా వర్కర్లు కరోనాకాలంలో కూడా కష్టపడి వైద్య సేవలు అందించారని గుర్తు చేశారు. ప్రభుత్వ నుండి వచ్చిన రెండు జతల యూనిఫాములను మహిళలకు అందించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ సొసైటీ చైర్మన్ రెడ్డెం వీర మోహన్ రెడ్డి, ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ నవ్య కాంత్, డాక్టర్ జ్యోతి, సూపర్వైజర్ పెద్ద పుల్లయ్య, సిహెచ్ఓ భాస్కర్, నాయకులు దుగ్గిదేవర వెంకటలాల్, గరిడేపల్లి వెంకటేశ్వరరావు జి.వి.ఆర్, శీలం కోటారెడ్డి, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కిరణ్ సందీప్ లకు వినతిపత్రం అందజేసిన యూనియన్ నాయకులు పోచమోని కృష్ణ



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 5ప్రజాపాలన ప్రతినిధి ఆశా డే సందర్భంగా ఈ ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం మంచాల, ఆరుట్ల పి హెచ్ సి ల ముందు ఆశా వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం ఆరుట్ల, మంచాల పి హెచ్ సి డాక్టర్లు కిరణ్, ప్రదీప్ లకు వినతి పత్రాలను అందజేయడం జరిగింది. కార్యక్రమంలో మండల కన్వీనర్ పోచమోని కృష్ణ ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు అమృత, జ్యోతి,అమృత, అలివేలు, కవిత, సంతోష, విజయ లక్ష్మి, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలకు ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలి



ప్రజాపాలన షాబాద్:: షాబాద్ మండల కేంద్రంలో ఆశా నోడల్ అధికారికి ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం ఇవ్వాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు సిఐటియు రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ స్కూటమి డబ్బాలు ఆశాలతో మోపించే విధానాన్ని రద్దు చేయాలి స్పెషల్ ప్రత్యేక కార్యక్రమాల సందర్భంగా నిర్వహిస్తున్న సర్వేలకు ఇతర కార్యక్రమాలకు అదనంగా పారితోషకాలు చెల్లించాలి పెండింగ్ బిల్లులు అన్నిటిని వెంటనే చెల్లించాలి ఫిక్స్ వేతనం పదివేల రూపాయలు నిర్ణయం చేయాలి రేపటి నుంచి జరిగే లెప్రసీ సర్వేకు ప్రభుత్వం అదనంగా చెల్లించాలి అదేవిధంగా జనవరి 18 నుంచి నిర్వహించే కంటి వెలుగు పనికి అదనంగా డబ్బులు చెల్లించాలి జూలై నుంచి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్సి డబ్బులు వెంటనే కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు ?1000 చొప్పున 16 నెలల బకాయిలు డబ్బులు వెంటనే చెల్లించాలి ఆశా కార్యకర్తలకు పని భారం తగ్గించాలి జాబ్ చార్ట్ ను విడుదల చేయాలి 32 రకాల రిజిస్టర్స్ ప్రింట్ చేసి ప్రభుత్వమే సప్లై చేయాలి తదితర సమస్యలపై ఆశా కార్యకర్తలకు సిఐటియు అండగా ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు దేవేందర్ అలీ ఫార్మసిస్ట్ శంకర్ సూపర్వైజర్ సువర్ణ ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారులి

## రాజ్ భవన్ ముట్టడిని జయప్రదం చేయండి

**సీపీఐ నాయకులు మద్దోజు శ్రావణ్ కుమార్**



తల్లాడ, డిసెంబర్ 5 (ప్రజా పాలన న్యూస్): తల్లాడ మండల కేంద్రంలో తమ్మారపు వెంకటేశ్వర్లు గృహంలో మండల కార్యదర్శి ఓర్సు రమేష్ అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా సమితి సభ్యులు మద్దోజు శ్రావణ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ డిసెంబర్ 7 న భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి గవర్నర్ వ్యవస్థ కు వ్యతిరేకంగా రాజ్ భవన్ ముట్టడి పిలుపుమేరకు జిల్లా సమితి పిలుపుమేరకు గవర్నర్ చేస్తున్నటువంటి విధి విధానాల మీద గవర్నర్ ఒక ఆర్ఎస్ఎస్ తొత్తు లాగా ఆర్ఎస్ఎస్ ని రాష్ట్రంలో బలపరిచేలాగా రాష్ట్రంలో కులాలకు మతాలకు మధ్య చిచ్చు పెడుతున్నటువంటి ఈ గవర్నర్ వ్యవస్థను వెంటనే రద్దు చేయాలని చెప్పి జిల్లా రాష్ట్ర పార్టీ ఇచ్చినటువంటి పిలుపుమేరకు తల్లాడ మండలంలో ప్రజలను చైతన్యం చేసి 7న జరగబోయే రాజభవన్ ముట్టడికి వందలాదిగా తరలి వెళ్లడానికి సిద్ధం కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు నల్లమోతు నరసింహారావు, మండల నాయకులు తమ్మారపు వెంకటేశ్వర్లు, నాగమణి రాయప్ప, రాంబాబు పాల్గొన్నారు.

## ప్రజలకోసం పనిచేస్తే పదవులు వెతుక్కుంటూ వస్తాయి: ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 5ప్రజాపాలన ప్రతినిధి:ప్రజలకోసం నిజాయితీగా పనిచేస్తే పదవులు వాటంతట అవే వెతుక్కుంటూ వస్తాయని జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడుగా నూతనంగా నియమితులైన సత్తు వెంకటరమణారెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను సోమవారం మర్యాద పూర్వకంగా కలిసారు. జిల్లా చైర్మెన్ గా తనను నియమింపజేసినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీలో సమర్థత కలిగిన నాయకులకు కొదువలేదని, సమయాను కూలంగా అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. ఎన్నికలలో పోటీ చేసే అవకాశం రానివారికి నామినేటెడ్ పదవులలో అవకాశాలిస్తున్నామని, పార్టీ పదవుల్లో కూడా మరింతమందికి అవకాశం కల్పిస్తామని చెప్పారు. పదవులు శాశ్వతం కాదని ప్రజల మనసుల్లో సుస్థిర స్థానం సాదించే దిశగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని ఎమ్మెల్యే నిర్దేశించారు. మార్కెట్ కమిటీ సహా మరిన్ని పదవులకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని ఒకటి రెండు రోజుల్లో ఉత్తర్వులు వెలువడనున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కృపేష్, టిపిటిసి జంగమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు బుగ్గరాములు, మున్సిపల్ అధ్యక్షులు అల్వాల వెంకట్ రెడ్డి, సిద్దంకి కృష్ణారెడ్డి, కొప్పుల జంగయ్య, పార్చబాష, కార్యదర్శి మడుపు వేణుగోపాల్, మహేందర్, మంగసురేష్, రాజేష్ గౌడ్, పల్లె జంగారెడ్డి, ఎంపిటిసిలు భరత్, జ్యోతి, శివలీల,సర్పంచులు బండమీది కృష్ణ, బల్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గురువుల మాటలను స్ఫూర్తిగా తీసుకోవాలి

**గుమ్మా నరేష్ ను అభినందించిన హీరో సుమన్..**



తల్లాడ, డిసెంబర్ 5 (ప్రజాపాలన న్యూస్):ప్రస్తుతం పోటీ ప్రపంచంలో మనుషులకు స్వార్థం పెరిగిపోయిందని, ఇటువంటి తరుణంలో లేని వ్యక్తుల కోసం కూడా సేవా కార్యక్రమాలు చేపట్టటం ఎంతో గొప్ప విషయమని ప్రముఖ సినీ నటుడు సుమన్ అన్నారు. ఆదివారం రాత్రి తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో ప్రభుత్వ హైస్కూల్లో దాసరి నారాయణరావు, పద్మ దంపతుల జ్ఞాపకార్థం నిర్మించిన కళానిలయాన్ని ఆయన చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ ప్రస్తుతం పనికోసం మాత్రమే ప్రజలు నమ్మకంగా ఉంటారని, తర్వాత పట్టించుకోరని ఇలాంటి సమయంలో ఆ వ్యక్తులు లేకపోయినా సేవా కార్యక్రమాలు చేపట్టటం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా దాసరి నారాయణరావు సాంస్కృతిక సామాఖ్య అధ్యక్షులు గుమ్మా నరేష్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పిల్లలు తమ తల్లిదండ్రులు, గురువులు చెప్పిన విధంగా నడుచుకోవాలని సూచించారు. తన గురువులు రేలంగి నరసింహారావు, దాసరి నారాయణరావు ఎంతో ప్రోత్సహించారని, వారి ద్వారానే ఈ స్థాయిలో ఉన్నానని గుర్తుచేశారు. తాను సినీ రంగంలో రావడానికి ముఖ్య కారణం భాను చందరే అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమత, ఎంఈఓ దామోదర్ ప్రసాద్, ఎంపీటీసీ గోవిందు విజయమ్మ, ధారా విష్ణు మోహన్ రావు, కొమ్మినేని వెంకటేశ్వరరావు, తుమ్మలపల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకే శుభోదయం



చేవెళ్ల, డిసెంబర్5,( ప్రజా పాలన):చేవెళ్ల మండలకేంద్రంలో శుభోదయం కార్యక్రమంలో భాగంగా దామరగిద్ద, ఇబ్రహీంపల్లి గ్రామాలలో సమస్యలు తెలుసుకోవడానికి ఎమ్మెల్యే కాలే యాదయ్య పర్యటించారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.... గ్రామాల సమస్యలు తెలుసుకొని పరిష్కారం కోసమే శుభోదయం అని అన్నారు.దామరగిద్ద గ్రామంలో రైతులకు పొలం పనులకు వెళ్ళడానికి మధ్యలో వాగు ఆడుండడంతో రైతులు బీడ్జ్ కావాలని అడుగగా వెంటనే సంబంధిత అధికారులకు పనులు చేపట్టాలని 20లక్షలు రూపాయలు మంజూరు చేస్తున్నట్లు అధికారులను ఆదేశించారు.ఇబ్రహీంపల్లి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వాటర్ సమస్యను పరిష్కరించాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించాలని అన్నారు. ఇబ్రహీం పల్లి అనుబంధ గ్రామమైన జాజుగుట్ట లో నీళ్ల సమస్య ఉందని దానికి సరిపడా ఒక వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేస్తాము అని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చుమన్నారు.దామరగిద్ద అంబేద్కర్ సంఘం సభ్యులు అంబేద్కర్ భవన్ కు బాత్ రూమ్, కాంపౌండ్ వాల్ కావాలని వినతి పత్రం ఇచ్చారు వెంటనే అధికారులు ఎస్టిమేషన్ వేసి ఎంత ఖర్చు అవుతుందో తొందరగా చెప్పాలని అధికారులు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాలతి, ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మిట్ట రంగారెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్గారి రమణారెడ్డి, టిఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షులు మిట్ట లతా వెంకట రంగారెడ్డి,సర్పంచుల సంఘ అధ్యక్షుడు శివారెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్,రవీందర్, ఏఎంసీ వైస్ చైర్మన్ నర్సిములు, వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, ఏం సి డైరెక్టర్ ఫయాజుద్దీన్, టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు రామగౌడ్, సర్పంచులు నరహరి, మాణిక్ రెడ్డి, జంగీర్, రామస్వామి, మల్లేష్,గడ్డమిది శేఖర్, రాంచెంద్రయ్య, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులుతదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకర్ లోన్స్ ద్వారా వికలాంగులకు స్వయం ఉపాధి కల్పిస్తాం: మెప్మా



జవహర్ నగర్ (ప్రజాపాలన ప్రతినిధి) : జవహర్ నగర్ మున్సిపాల్ కార్పొరేషన్ పరిధిలోని డ్వాక్ర బిల్డింగ్ లో (మెప్మా) పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో 3 డిసెంబరు న ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకోని ఈ రోజు జవాహర్ నగర్ డ్వాక్ర బిల్డింగ్ లో వికలాంగులతో ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు.అనంతరం వివిధ రంగాలలో నిస్వార్థులైన దివ్యాంగులను సన్మానించారు.భవిష్యత్ లో మహిళాగ్రూప్ లాగ వికలాంగుల గ్రూపులు చేయించి వారికి బ్యాంకర్స్ ద్వార లోన్లు ఇప్పించి స్వయం ఉఫాది పెట్టించే ప్రయత్నం చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో అనిలి కుమార్ మెప్మా (పీడీ).భార్గవి(సి ఓ)శోభరెడ్డి (టెల్ఫ్ ప్రెసిడెంట్),తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు గుత్తికొండ కిరణ్ కుమార్ ,ఇండియన్ క్రికెట్ టీం కెప్టెన్ డి మహేష్ నాయక్, తెలంగాణ వికలాంగుల హక్కుల సమితి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మెరువు శివకృష్ణ గ్రూప్ ఆర్ పి లు సుగుణ రాజు పాల్గొన్నారు

## మంచినీటి సమస్యను పరిష్కరించాలని జలమండలి ఎండి దాన కిషోర్‌కు వినతి



మేడిపల్లి, డిసెంబర్ 5 (ప్రజాపాలన ప్రతినిధి): రామంతాపూర్ డివిజన్లోని శ్రీనగర్ కాలనీలో సివరేజి లైన్ మరియు భరత్ నగర్, సత్య నగర్, సాబేర కాలనీలలో మంచినీటి పైప్ లైన్ వేసి ప్రజలకు మంచినీళ్ల సమస్యను తీర్చాలని కోరుతూ స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు జలమండలి ఎండి దాన కిషోర్ కు వినతి పత్రం అందజేశారు. స్పందించిన దాన కిషోర్ సంబంధిత అధికారులకు తెలియజేశారని కార్పొరేటర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు బండారు వెంకటరావు పాల్గొన్నారు.

## ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ఎదుట ఆశా వర్కర్ల నిరసన




శంకరపట్నం డిసెంబర్ 05 ప్రజాపాలన రిపోర్టర్:మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఈరోజు మండలంలోని అన్ని గ్రామాల ఆశ వర్కర్లు నిరసన వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్, రాజమణి మాట్లాడుతూ.. ఆశ వర్కర్లతో స్కూటమి డబ్బాలు మోపించే విధానాన్ని రద్దు చేయాలని ప్రత్యేక కార్యక్రమాలకు సందర్భంగా నిర్వహిస్తున్న సర్వేలకు ఇతర కార్యక్రమాలకు అదనంగా పారితోషకాలు చెల్లించాలని పెండింగ్లో ఉన్న బిల్లును వెంటనే చెల్లించి ఫిక్స్ వేతనం గా పదివేల రూపాయలను నిర్ణయించే విధంగా ప్రకటన చేయాలని ఆమె కోరారు అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెమోరాండం సమర్పించారు ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ కోర్సులో ఫ్రీ సీట్ పొందిన విద్యార్థికి సన్మానం

**-ఆరుట్ల గ్రామ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 5ప్రజాపాలన ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ రావుల ఐలయ్య అలివేలు పెద్ద కుమారుడు రావుల శరత్ చంద్ర ఖమ్మం జిల్లా కొత్త గూడెం కాలేజిలో ఎంబీబీఎస్ కోర్సులో ఫ్రీ సీట్ పొందరు దానికి ప్రోత్సాహకంగా వారిని గ్రామ సర్పంచ్ మరియు పాలక మండలి తరుపున సన్మానించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఆరుట్ల గ్రామానికి చెందిన రావుల శరత్ చంద్ర ఎంబీబీఎస్ కోర్సులో ఫ్రీ సీట్ పొందడం గ్రామానికే ఎంతో గర్వకారణమని, ఒక పేద రైతు కుటుంబంలో పుట్టి ఇంత స్థాయికి వచ్చినందుకు వారిని అభినందించారు, అలాగే గ్రామంలోని యువకులు, విద్యార్థిని విద్యార్థులు వివిధ రంగాలలో ఎదిగి ఊరికి, కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాండాల జంగయ్య గౌడ్, ఎంపీటీసీ సభ్యులు కావలి శ్రీనివాస్, చీరాల రమేష్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశం గారు, వార్డు సభ్యులు పంబల శివకుమార్, ఎన్నీదుల స్వప్న సురేష్, మానుపాటి వెంకటేష్, మాజీ సర్పంచ్లు అనంగల్ల యాదయ్య, మేగవత్ మోహన్ నాయక్, గ్రామస్థులు మాడ్గుల కృష్ణ, నూకం రాజు, సుంకరి ప్రవీణ్ గౌడ్, కాటి బీరప్ప, పొలమొని అనిల్ రాజు, వస్పరి కుమార్, జోగు జంగయ్య, మంద సుధాకర్ రెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన


సంపాదకీయం

మంగళవారం 06, డిసెంబరు 2022

## పిల్లల భవిష్యత్ కు మొబైల్ ఉరి

'ఈవిశ్వానికి, పిల్లలు అత్యంత విలువైన ఖని లాంటివారు, వారే జాతికి నికార్సయిన ఆశ' అంటాడు జాన్ ఎఫ్ కెన్నడీ. ఆ మాట అక్షర సత్యం. పేద, గొప్ప తేడా లేకుండా అన్నిరకాల కుటుంబాల్లోనూ పిల్లలపై తల్లిదండ్రులు చాలానే ఆశలు పెట్టుకుని బతుకుతూ ఉంటారు. పిల్లల్ని బతికించుకుంటూ ఉంటుంటారు. పిల్లల బాగోగులకు తమ సమయాన్ని, శ్రమను, బాంధవ్యాలను, శాంతి -సౌఖ్యాలను, దాదాపు పూర్తి జీవితాల్ని త్యాగం చేస్తూ పిల్లల్ని మంచి పౌరులుగా చేయటానికి ఎవరికి తెలిసిన పద్ధతిలో వాళ్ళు పాటు పడుతూ ఉంటారు. మంచి చదువుల కోసం మంచి స్కూళ్ళలో, కాలేజీల్లో సీట్లకోసం నానాతిప్పలు పడి అప్పోసొప్పో చేసి పిల్లల్ని గట్టెక్కించాలని తపనపడుతున్న కుటుంబాలు ఎన్నో. తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేరుస్తూ గాడి తప్పని జీవితాల్లోకి పిల్లలు ప్రయాణించినట్లయితే, కథ సుఖాంతమే. కానీ మారుతున్న ఈ ఆండ్రాయిడ్ మొబైల్ కాలంలో, పిల్లల జీవితాలు ఊహించలేనంతగా వ్యతిరేకదిశలో ప్రభావితమౌతున్నాయి! కొవిడ్ కాలంలో, ఆన్లైన్ క్లాసులు తప్పనిసరైన పిల్లల జీవితాల్లో మొబైల్ పెనుభూతం అయి కూర్చుంది. దానిస్నేహం అనివార్యమయింది. ఈ రోజుల్లో, చదువులో ముందుకు పోవాలంటే డిజిటల్ మీడియా టెక్నిక్స్పై అవగాహన లేకుండా ముందుకెళ్లే అవకాశమే లేదు. ఇలాంటి క్లిష్ట సమస్యలో ఇరుక్కుపోయి ఉన్న పిల్లల్ని, మొబైల్ అడిక్షన్ బారిన పడకుండా, నేరస్థులుగా మారకుండా కాపాడుకోగలమా? మొబైల్లో పబ్జి లాంటి గేమ్స్కి అడిక్ట్ అయిన పిల్లలు కొందరైతే, పూర్తిగా అశ్లీల చిత్రాలు చూస్తూ, నేర ప్రవృత్తికి అలవాటు పడ్డవారు మరికొందరు. ఆ విధమైన 'జ్ఞానాన్ని' తమతమ జీవితాలకు అన్వయించుకుంటూ, పరిపక్వతలేని ప్రేమలు పెళ్లిళ్ళ కోసం పారిపోవటం ఒక రకమైతే, అడ్డొస్తున్న తల్లి-నీ తండ్రినీ ఎదుర్కోడానికి అప్పటికే వారి మధ్య ఉన్న చిన్నపాటి దూరాల్ని మరింత పెద్దవి చేయటమో, తగవులు పెట్టి దూరం అయ్యేలా చేయటమో జరుగుతోంది. అదీ అయిపోయాక తమపై ఆధారపడే తల్లినో తండ్రినో ఆసరాగా పెట్టుకుని అటునుండి మొబైల్తో తమ స్నేహాన్ని మరింత గట్టిపర్చుకుంటున్నారు కౌమార దశకు చేరిన పిల్లలు. హైదరాబాద్ పరిసరాల్లోని ఒక స్కూల్లో 10వ తరగతి చదువుతున్న అమ్మాయిపై, ఐదుగురు క్లాస్మేట్లు అత్యాచారం చేసి, మొబైల్తో వీడియో తీసి, ఆ వీడియోను ఇంకొంతమంది పిల్లలకు మొబైల్లోనే వాట్సాప్ చేశారు. బాధితురాలితో సహా, ఆ పిల్లల తల్లిదండ్రులు అందరూ బాగా పేదరికంలో ఉన్నవాళ్లే. రోజు కూలీలుగానో, చిన్నపాటి నెలజీతాలతోనో బతుకుతున్న వాళ్ళే. ఇంతపేదవాళ్లకు మొబైల్ ఎందుకు?, ఆ మగపిల్లల చేతికి మొబైల్ ఎవరిచ్చారు' లాంటి వెర్రిమొర్రి ప్రశ్నలను పక్కనపెడితే-కౌమార దశలోనే పిల్లల్ని రేపిస్టుగా తయారు చేస్తున్న ఈ మొబైల్ స్కూలింగ్ను మనం ఏమన్నా అడ్డుకోవచ్చా? అనే ప్రశ్న వేసుకోవాలి. 'మా సిమ్ తీసుకుంటే సంవత్సరం పాటు నెట్ ఫ్రీ' అంటూ అనేక విధాలా దృష్టి మరల్చి, నెట్ మాయా ప్రపంచానికి పిల్లల్ని అలవాటు చేసి, నెట్కి కట్టు బానిసలుగా మార్చిపడేస్తున్నారు వ్యాపారులు. అందులోనుంచి దిగుమతి అవుతున్న అశ్లీల సైట్లను కేవలం పిల్లలో, వాళ్ల తల్లిదండ్రులో అడ్డుకోగలరా? వద్దన్నా కళ్ళముందు పదేపదే స్క్రీన్ పైన కనిపించే ఆ బొమ్మలని కావాలనో, వద్దనుకునో ఒక్కసారైనా క్లిక్ చేయకుండా కళ్ళు, చేతులూ ఊరుకుంటాయా? తండ్రికి పోర్న్ చూసే అలవాటు ఉంటే, అదే మొబైల్ను పిల్లలు వాడేప్పుడు, సహజంగానే అవే బొమ్మలు స్క్రీన్పై ప్రకటనల రూపంలో ప్రత్యక్షమౌతుంటాయి. ఒకసారి క్లిక్ చేస్తే మొబైల్ అల్గోరిథమ్స్ పదేపదే అవే బొమ్మలని చూపిస్తుందన్న విషయం ఎందరు తల్లిదండ్రులు/పిల్లలకి తెలుస్తుంది? చదువులు చట్టుబండలు చేసుకుని, అశ్లీల చిత్రాలు చూస్తూ, నేరప్రవృతిని నూరిపోసే వీడియోలు చూడటానికి అలవాటు పడి, చిన్న విషయానికి కూడా అబద్ధాలు చెప్పడం, రేపులు, మర్డర్లూ అవలీలగా చేసేయ్యడం, పర్యవసానాన్ని, జీవితాల్ని తేలిగ్గా తీసుకోవటం లాంటి పనులకు పాల్పడుతున్న కౌమార దశలోని పిల్లలను, యువతను పట్టించుకొని ఈ సమస్యకు పరిష్కారం వెతకాలి. స్కూళ్లలో టీచర్లు ఇప్పటికీ కౌమార దశ పిల్లలకు నీతి సూత్రాలు చెప్తూ, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అవగాహన సదస్సులు నిర్వహించడం దగ్గిరే ఆగిపోయారు. అదీ అవసరమే అయినప్పటికీ, అసలు విషయమేమంటే, ఇప్పటికే పిల్లలు వాళ్ళ మొబైల్ స్నేహంలో ఎన్నో మైళ్ళ దూరం ముందుకు వెళ్లిపోయారు. కొవిడ్ రోజుల్లో ప్రభుత్వాలు తెచ్చిన కంపల్సరీ ఆన్లైన్ క్లాసులు ఇప్పుడు పిల్లల భవిష్యత్కు మొబైల్ ఉరి బిగించాయి. అత్యంత ప్రమాదకరమైన పరిస్థితిలో ప్రవేశించినట్టు అందరికీ అర్థమౌతూనే ఉంది. కేవలం తల్లిదండ్రులు మాత్రమే వారి సమయాన్ని పిల్లలకు కేటాయించినంతమాత్రాన పరిష్కారమయ్యే సమస్య కాదని కూడా తేలిపోయింది. ప్రభుత్వాలు, విద్యావ్యవస్థ, పౌరసమాజం అందరూ ఆలోచించి పరిష్కారాలు వెతకాల్సిన తరుణం ఆసన్నమైంది. ప్రభుత్వాలు ఆయా సెర్చ్ ఇంజిన్ల యాజమాన్యాలపై విచ్చలవిడి పోర్న్ ప్రసరణపై చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలి. నెట్లో వస్తున్న పోర్న్ సైట్లను పూర్తిగా నియంత్రించాలి. ప్రధానంగా కౌమారదశలోని బాలబాలికలకు లైఫ్ స్కిల్స్పై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. సివిల్ సొసైటీ భాగస్వామ్యాన్ని ఆహ్వానించాలి. పిల్లల్ని ఎక్కువ భాగం ప్రకృతికి సమీపంగా తీసుకెళ్లాలి. అడవితో లేదా పచ్చదనంతో, నీటితో లేదా జలపాతాలతో, భూమితో స్నేహాన్ని పెంచాలి. ప్రతి స్కూల్ ఆవరణలో మొక్కల పెంపకం, కిచెన్ గార్డెనింగ్ను పిల్లల భాగస్వామ్యంతో చేయించాలి. కొండలు గుట్టలు ఎక్కిస్తూ, ట్రెక్కింగ్ ప్రోత్సహించాలి. ఆట పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నాటక రంగంలో ప్రవేశం కల్పిస్తూ సహాయపడాలి. పిల్లలు అలసిపోయేలా ఆడుకునే వ్యవస్థ లేదిప్పుడు మన సమాజంలో. సమిష్టి శ్రేయస్సుకు ఉపయోగపడే ఆటస్థలాలు, చెరువులు, పార్కులు అన్నిటినీ హాంఫట్ చేస్తున్న రాజకీయ నాయకులు, కబ్జాకోరులు మన చుట్టూ ఉంటే, ఇక పిల్లలకు ఆడుకునే అవకాశం ఎక్కడ దొరుకుతుంది? తమ సమయాన్ని, బాల్యాన్ని- బిందాస్గా, ఆరోగ్యకరంగా గడిపే అవకాశం ఎక్కడుంటుంది? అందుకే, పోగొట్టుకున్నదాన్నంతా మొబైల్లోనే వెతుక్కుంటున్నారు! ఆ మొబైల్లో ఫ్రీ నెట్తో దొరికే పిచ్చెక్కించే సెక్స్ వీడియోలు తప్పించి మరేమీ ఆకర్షించడం లేదు వాళ్లని. ప్రభుత్వాలు స్కూళ్లకు ఇవాల్సినంతమంది టీచింగ్, - నాన్ టీచింగ్ స్టాఫ్ను ఇవ్వటం, కావాల్సినంత స్టేషనరీని అందుబాటులో ఉంచడం, నీటివసతితో కూడిన టాయిలెట్లను అందుబాటులోకి తీసుకురావడం మొదలైన వాటిని మానేసి, ఏవేవో కొత్త నిబంధనలు తెచ్చి ఉన్న స్టాఫ్ను కూడా తగ్గిస్తున్నాయి. టీచర్లూ పిల్లలే తరగతి గది శుభ్రం చేసుకుంటూ, బాత్రూంలు ఎవరు శుభ్రం చేయాలని వాదులాడుకుంటూ, ఏరోజుకారోజు తక్కువ చాక్పీసుల వాడకంపై జాగ్రత్తలు పడుతూ చదువు చెప్పాల్సిన దౌర్భాగ్యానికి స్కూల్ని దిగజార్చడం ఏలిన వారికి శుభమేనా? పిల్లలు ఆడుకోడానికి కమ్యూనిటీ ఆటస్థలం, స్వచ్ఛమైన గాలి పీల్చడానికి పార్క్, అన్ని అవసరాలకు ఉపయోగపడే విశాలమైన మంచినీటి చెరువులను మన పిల్లలకోసం కబ్జాకోరల నుండి విడిపించలేవా ప్రభుత్వాలు?

# భారతీయ స్ఫూర్తి కొరవడిన 'గాంధీ'




మహాత్ముని మహోన్నత జీవిత గాథపై బ్రిటిష్ నటుడు, దర్శకుడు రిచర్డ్ అటెన్బరో (1923-2014) రూపొందించిన 'గాంధీ' సినిమా 40వ వార్షికోత్సవాన్ని జరుపుకున్నది. నవంబర్ 22, 1982న ఆ సినిమా తొలుత విడుదలయింది. ఆ సినిమా స్రష్ట వ్యక్తిగత పత్రాలను ఒక ఆర్కైవ్లో భద్రపరిచారు. అది, లండన్ నుంచి ఒక గంట రైలు ప్రయాణ దూరంలో ఉన్నది. ఇటీవల ఆ పురావస్తు భాండాగారాన్ని సందర్శించాను. 'గాంధీ' సినిమాపై వెలువడిన అనేక సమీక్షల ప్రతులు అటెన్బరో ఫైల్స్లో కనిపించాయి. ఆయన సినిమా లలో కెల్లా 'గాంధీ' చాలా ప్రముఖమైనది (యోగ్యమైన సినిమా అదొకటి మాత్రమేనని కొందరు అంటారు)గా పేరు పొందింది. అటెన్బరో 'గాంధీ'పై 'ది టెలిగ్రాఫ్'లో నాటి యువ పాత్రికేయురాలు తవ్లీన్ సింగ్ రాసిన సమీక్ష కూడా ఆ ఫైల్స్లో ఉన్నది. 'నేను నా జీవితంలో చూసిన మూడు లేదా నాలుగు మహోన్నత చిత్రాలలో 'గాంధీ' ఒకటి. అది చాలా స్ఫూర్తిదాయకమైనదని నేను నిశ్చితంగా చెప్పగలను' అని తవ్లీన్ రాశారు. మహాత్ముడిపై ఒక బ్రిటిష్ దర్శకుడు తలపెట్టిన సినిమాకు భారత ప్రభుత్వం ఆర్థిక సహాయ మందించడమేమిటని ఆనాడు సణిగిన వారు చాలా మంది ఉన్నారు. 'ఆ ఆక్షేపణలు అసంబద్ధమైనవని' తవ్లీన్ కొట్టివేశారు 'గాంధీ' సినిమాను వీక్షించిన తరువాత ఆమె ఇలా రాశారు: 'అటెన్ బరో సినిమాకు భారత ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం చాలా ప్రయోజనాత్మకంగా చేసిన వ్యయమని నేను భావిస్తున్నాను. గాంధీపై అటెన్బరో ఒక గొప్ప సినిమాను నిర్మించారు. భారత్ ఆయనకు కృతజ్ఞతా బద్ధమై ఉండాలి'. మరో యువ సమీక్షకురాలు అమృతా అబ్రహం అభిప్రాయం భిన్నంగా ఉంది. తవ్లీన్ తరానికే చెందిన పాత్రికేయురాలు అమృత 'సండే అబ్జర్వర్'లో 'గాంధీ'ని పెద్దగా ప్రస్తుతించలేదు. మహాత్ముడి పాత్ర పోషించిన బెన్ కింగ్ స్లే నటనను ఈమె బాగా మెచ్చుకున్నారు. 'గాంధీ సహచరుల పాత్రలను ప్రత్యామ్నాయ భావాల, వ్యూహాలను ప్రతిపాదించిన సమర్థ నాయకులు'గా చూపలేదని అమృత అసంతృప్తి వ్యక్తం చేశారు. 'గాంధీ, ఇతర నాయకుల మధ్య జరిగిన సమావేశాల చిత్రణలో బిగువు లేదు. ఇది ఒక పెద్ద లోపమే కాకుండా దాని వల్ల గాంధీని, ఆయన స్ఫూర్తిని మీరు అర్థం చేసుకోవడానికి కూడా అవరోధమవుతుంది' అని ఆమె విమర్శించారు. అటెన్బరో తన సినిమాలో గాంధీకే అగ్ర ప్రాధాన్యమినస్తూ బహుముఖీనమైన భారత స్వాతంత్ర్యోద్యమాన్ని సరళీకరించి నివేదించారు. కథానాయకుని నైతిక దార్శనికతకు కూడా ఆ సినిమా సరైన న్యాయం చేయలేదు. అమృత ఇలా వ్యాఖ్యానించారు: 'మూడు గంటల నిడివి గల సినిమాలో స్వదేశీ ఉద్యమం, నైతిక, రాజకీయ లక్ష్యాలకు ప్రతీకాత్మక కార్యాచరణగా సత్యాగ్రహం, శాసనోల్లంఘనోద్యమం, వలసపాలకుల దమనకాండకు అహింసాత్మక ప్రతిస్పందనలు మొదలైన ప్రధాన భావాలు, ఉద్యమాలను అనివార్య మార్గంగా మాత్రమే చూపించారు. అయితే వ్యక్తిగత చర్యలు, వాటి రాజకీయ పర్యవసానాలను ఏకీకరించి, వైయక్తిక అంతరాత్మను హిందూ విశ్వాన గీటురాయిగా రూపొందించిన ఒక ప్రధాన దార్శనికతగా గాంధేయవాదాన్ని సమగ్ర రీతిలో కాకుండా వేర్వేరు చారిత్రక ఘటనలుగా మాత్రమే చూపించారు'. న్యూయార్క్ వారపత్రిక 'విలేజ్ వాయిస్'లో వెలువడిన ఆండ్రూ్యా సర్రిస్ సమీక్ష చాలా తీవ్రమైనది. పలు విధాల ఆక్షేపించిన ఈ అమెరికన్ విమర్శకుడు సైతం 'అటెన్బరో సినిమా ఒక వ్యక్తి గురించి కాకుండా కొన్ని విషయాల గురించిన సినిమా అని, భారత స్వాతంత్ర్యోద్యమం, అహింస, జాతి, మత పరమైన వివక్షలు, వలసవాదం, సామ్రాజ్యవాదం, దోపిడీ మొదలైనవి మన కళ్ల ముందుకు వస్తాయని' అంగీకరించాడు. బ్రిటిష్ పత్రిక 'న్యూ మ్యూజికల్ ఎక్స్ప్రెస్'లో రిచర్డ్ కుక్ సమీక్షిస్తూ గాంధీ ఆంతరంగిక ఘర్షణల విషయమై తగిన శ్రద్ధ చూపకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. అవి, భారత స్వాతంత్ర్యోద్యమాన్ని ప్రభావితం చేశాయన్న వాస్తవాన్ని విస్మరించడం సమంజసం కాదని' ఆయన వ్యాఖ్యానించారు.. 'అటెన్బరో 'గాంధీ' కంటే సత్యజిత్ రే 'గాంధీ'నే చూడడానికి నేను ఎక్కువ ఆసక్తి చూపుతానన్న' ముక్తాయింపుతో రిచర్డ్ కుక్ తన సమీక్షను ముగించారు. తన సినిమాపై వచ్చిన ప్రతికూల సమీక్షలనే కాకుండా అనుకూల సమీక్షలను సైతం రిచర్డ్ అటెన్ బరో సహజంగానే భద్రం చేసుకున్నారు. వీటిలో ఒకటి తార్జి విట్టాచి అనే శ్రీలంక పాత్రికేయుడు 'ఆసియా వీక్'లో రాసిన సమీక్ష. న్యూయార్క్లో 'గాంధీ' ప్రివ్యూకు ప్రత్యేకంగా ఆహ్వానితులయిన 49 మందిలో విట్టాచి ఒకరు. 'చలనచిత్రాలతో నా ఐదు దశాబ్దాల అనుబంధంలో నన్ను బాగా ప్రభావితం చేసిన సినిమా అటెన్బరో 'గాంధీ'. సినిమా చూసి చాలా ఉల్లాసకరమైన మైమరపుతో బయటికి వచ్చాము. ఆ సమ్మోహనం నుంచి చాలా సేపు మేము బయటపడనేలేదు. 'గాంధీ' సినిమాను చూడడం ఒక ఆధ్యాత్మిక అనుభవం. నిజమైన అధికారం తుపాకీ గొట్టం నుంచి రాదనే సత్యగ్రహింపు కలిగించిన అద్భుత చిత్రమది' అని ఆయన కొనియాడారు. ఈ ప్రత్యేక ప్రివ్యూను ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయానికి సమీపంలో ఉన్న ఒక థియేటర్లో ప్రదర్శించారు. ఆ అంతర్జాతీయ సంస్థ కార్యాలయంలో చిత్తశుద్ధి లేని అగ్రరాజ్యాలు శాంతి చర్చలు జరుపుతుంటాయని విమర్శిస్తూ శ్రీలంక పాత్రికేయుడు ఇలా వ్యాఖ్యానించారు : "మహాత్మా గాంధీ ఈ ధరిత్రిపై అసలు నడయాడలేదన్నట్టుగా, యుద్ధానికి సన్నద్ధం కావడం శాంతికి మార్గం కాదని గాంధీ తన కృషి ద్వారా సందేహాతీతంగా నిరూపించనట్టుగా, చరిత్రలో అత్యంత శక్తిమంతమైన సామ్రాజ్యాన్ని ఆయన కూల్చివేయనట్టుగా, హింసాత్మక కార్యాచరణ మరింత హింసకే దారితీస్తుందని మహాత్ముడి నుంచి మనం నేర్చుకోనట్టుగా ఐరాసలో చర్చలు జరుగుతుంటాయి'. విట్టాచి ఇంకా ఇలా రాశారు: 'నిరంతర ఘర్షణలు, యుద్ధాలతో సంక్షుభితమవుతున్న కాలమిది. ఉత్కృష్ట సినిమా నిర్మాణ నైపుణ్యాలు, దర్శకత్వ ప్రతిభా పాటవాలతో రూపొందిన గాంధీ సినిమా ఎన్నటికీ మరచిపోలేనిది. అటెన్బరో సినిమాతో ఎటువంటి సంబంధం ఉన్నవారెవరైనా నిర్మాణంతో ప్రమేయమున్నవారూ సినిమాను చూసినవారూ%--% మళ్లీ పాత వ్యక్తులుగా ఉండడం అసాధ్యమనిపిస్తుంది'. గాంధీ తన జీవిత కాలంలో చాలా వివాదాస్పద వ్యక్తి. ప్రజలు ఆయన్ని హృదయపూర్వకంగా అభిమానించారుబీ చిత్తశుద్ధితో అనుసరించారు. ఆయన విధానాలు, పద్ధతులు తీవ్ర విమర్శలకు, ఖండన మండనలకు గురయ్యాయి. మరి గాంధీ జీవితంపై ఆయన మరణించిన మూడున్నర దశాబ్దాలకు రూపొందిన ఒక సినిమాకు విశేష ప్రజాదరణ లభించడంబీ విభిన్న, నిశిత ప్రతిస్పందనలు రావడంలో ఆశ్చర్యమేమీ లేదు. 'గాంధీ' తొలుత విడుదలయినప్పుడు నేను ఒక థియేటర్లో ఆ సినిమాను చూశాను. దరిమిలా చాలాసార్లు చూశాను. ఏమిటి ఆ సినిమా విశిష్టత? ఒక కొత్త తరానికి గాంధీ సందేశాన్ని తీసుకువచ్చిందిబీ భారతీయేతర జాతులకు ఒక విలువైన లక్ష్యాన్ని నిర్దేశించింది. మహాత్ముడిగా బెన్ కింగ్స్ లే అద్భుతంగా నటించాడు. గాంధీ తన అంతిమ రోజులలో మత సామరస్యాన్ని కాపాడేందుకు నిర్వహించిన నిరాహార దీక్షలు, మానవీయతా కృషిని సమున్నతంగా, స్ఫూర్తిదాయకంగా చిత్రించారు. మహాత్ముని సమకాలికులు, ప్రత్యర్థులు అయిన అంబేడ్కర్, సుభాష్ బోస్లు 'గాంధీ'లో అసలు కనిపించక పోవడాన్ని గుర్తించని భారతీయ ప్రేక్షకులు ఎవరు ఉంటారు? గాంధీ రాజకీయాల నైతిక శక్తిని సంతృప్తికరమైన రీతిలో చూపలేదన్న అమృతా అబ్రహం అభిప్రాయం పూర్తిగా సబబైనదే. ఈ 'సమీక్షలపై సమీక్షాత్మక' వ్యాసాన్ని, అటెన్బరో సినిమాకు భారత ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని సమకూర్చేందుకు అనుమతించిన వ్యక్తి నాటి భారత ప్రధాని ఇందిరాగాంధీ ప్రతిస్పందనల ప్రస్తావనతో ముగించదలుచుకున్నాను. 'నిర్మాణ దశలోనే 'గాంధీ'ని ప్రధాని ఇందిరకు చూపించాను. బాపు జీవితాన్ని మూడు గంటల కాలానికి సంగ్రహిస్తున్నందున సినిమా ఆరంభంలోనే ఆ మేరకు ఒక వివరణ ఇవ్వండని ఆమె సూచించారు. కస్తూరిబా సంభాషణలు, ముఖ్యంగా తొలి సంవత్సరాలకు చెందినవి ఈ కాలం ధోరణిలో ఉన్నాయని ఆమె అభిప్రాయపడ్డారు.. పందొమ్మిదవ శతాబ్ది తుది దశకాలలో మహిళలు తమ భర్తలతో చాలా సంప్రదాయ బద్ధ రీతుల్లో మాట్లాడేవారు కదా. కస్తూరిబా పాత్ర చిత్రణ తీరు తెన్నులను మరొకమారు పరిశీలించండని ఆమె సూచించారు. ఇందిర సూచనలు రెండిటినీ నేను పాటించాను' అని ప్రముఖ జర్నలిస్టు వినోద్ మెహతాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అటెన్బరో వెల్లడించారు. సరే, ఇప్పుడు 'గాంధీ'పై ఇందిర సొంత తీర్పు ఏమిటో చూద్దాం. డిసెంబర్ 2, 1982న తన అమెరికన్ స్నేహితురాలు డొరోతీ నార్మన్కు రాసిన ఒక లేఖలో ఇందిర ఇలా పేర్కొన్నారు: 'గాంధీ సినిమా చాలా ఆర్భాటంగా విడుదలయింది. అది చాలా ప్రభావాత్మకంగా ఉన్నది. గాంధీ ఏ లక్ష్యం కోసం నిలబడ్డారో, ఏ ఆశయాల కోసం జీవించారో తెలుసుకోవడం ప్రపంచానికి చాలా మంచిది. గాంధీ కాలంలో నివశించిన వారికి అటెన్బరో సినిమా ఒక అద్భుతమైన దృశ్యం, శక్తిమంతమైన వినోదం. అయితే భారతీయ స్ఫూర్తిలోని కొన్ని ముఖ్యమైన గుణాలు దానిలో లోపించాయి. భారత స్వాతంత్ర్యానికై జరిగిన మహోన్నత ప్రజా ఉద్యమ మహనీయత, ఆ పోరాటానికి సారథ్యం వహించిన అసాధారణ స్త్రీ పురుషుల (దాదాపు ప్రతి జిల్లా తన సొంత స్వాతంత్ర్య వీరులు, ధీరలను కలిగివున్నది) నుంచి భారతీయ సినిమా స్రష్టలు ఎవరూ స్ఫూర్తి పొందకపోవడమే అసలు విషాదం. ఆ మహోద్యమ హిమాలయోత్తుంగ శిఖరం మహాత్ముడు. అటెన్బరో సినిమా ఆయన్ని 'సూపర్ స్టార్' తరహా మెస్సయ్యాని చేసింది'. 'గాంధీ' సారహీనమైనదే అయినప్పటికీ, చూడదగిన సినిమా అని ఇందిర అభిప్రాయపడ్డారు. ఆమెతో ఏకీభవించకపోవడానికి కారణాలేమీ నాకు కన్పించడం లేదు.

## అబద్ధాల పుట్ట

ఒకటి రెండు అబద్ధాలు చెప్పు
పీచు మిఠాయిల్లా బాగుంటాయి
గొర్రెలా ఎవడైనా తలూపుతాడు
మరీ అబద్ధాల కొండను నిర్మిస్తే
నవ్వుతారుజి
రాజ్యాంగం నీ ఇంటి గుమ్మంలో వేలాడే
దిష్టిబొమ్మ కాదు

రక్షక దళాలనూ న్యాయస్థానాలనూ
నీ ఇలాకాలో గుంజకు కట్టేసుకుని
తూతూ అబద్ధాలను జపిస్తే మాత్రం
తప్పు ఒప్పైపోదు

నిజం నిజమే అబద్ధం అబద్ధమే
నువ్వు పారించిన రక్తపుటేరులు
నువ్వు చేసిన గాయపు మరకలు
దేశం మరిచిపోలేదు


ఛిద్రమైన శరీరాల చుట్టూ కమ్ముకున్న
పచ్చినెత్తుటి వాసన
ఇంకా చెరిగిపోలేదు
చెదిరిన అనాథ గర్భాల కల
తెగిన పేగులతో హాహాకారాలు పెట్టడమే
ఇప్పటి కొత్తదు్ఃఖం

గాయం రసి కారుతూనే వుండటం
వాస్తవ దుర్ఘటన

నటించడంలో నీకు పోటీ ఎవరూ
లేరులే
నటించి నటించి నటించి
నీ అసలు రంగుని నువ్వే బయట
పెట్టుకుని
నీ ముగింపు వాక్యాన్ని
నువ్వే రాసుకుంటావు
నీ అబద్ధాల పుట్టని పగలగొట్టడమే
ఇప్పుడు సరికొత్త ప్రారంభం!

**- చంపావతి**

## పాదం పుట్టిన నేల



ఇక్కడి గాలి
కేవలం ఊపిరి పీల్చడానికే
కాదు
దేహంలోంచి
బీజాక్షరాల్ని పుట్టిస్తుంది

ఇక్కడి నీరు
కేవలం దాహం
తీర్చుకోడానికే కాదు
అది లేత మొక్కల వంటి
పదాల్ని కూడా సృష్టిస్తుంది

ఇక్కడి మట్టి
నడుస్తున్న పాదాల్లోంచి
పైపైకి తల దాకా అట్టే అల్లేస్తుంది
కన్ను తెరిచిన ప్రతి కొత్త వాక్యం
ఓ పూ పరిమళభరిత లతిక
ఇక్కడి ఉదయించబోయే సూరీడు
లోకాన్నే కాదు
లోపలి పద్యాల్ని తట్టి
లేపుతాడు
ఇక్కడి ఆకాశం రాత్రి పూట
తన అందాల్ని సంపూర్ణంగా
చూడగలిగే అవకాశాన్నిస్తుంది

ఇక్కడి పరిసరాలన్నీ
మళ్లీ
ఆరేళ్ల బాలుణ్ణి చేసి
ఆడుకొంటాయి
ఇక్కడికి రావడమంటే
ముగ్గురు తల్లుల వద్దకు
ముద్దుగా చేరుకోవడం ...
ఒకరు మాత
మరొకరు మాగాణి మాత
ఇంకొకరు - ఇంటిముందు
చలువ కొమ్మల చల్లని మాత

**- రవి నన్నపనేని**

## స్కాలర్ షిప్ లకు దరఖాస్తు చేసుకోవాలి: డీఐఈఓ శ్రీధర్ సుమన్



ఆసిఫాబాద్ జిల్లా డిసెంబర్ 5 (ప్రజాపాలన,ప్రతినిధి) : ఆసిఫాబాద్ జిల్లాలో ఇంటర్మీడియేట్, డిగ్రీ, విద్యార్థులు స్కాలర్ షిప్ లకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మాధ్యమిక విద్యాధికారి (డిఐఈఓ).శ్రీధర్ సుమన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలల యాజమాన్యాలు ఎస్సీ, ఎస్టి, బీసీ,మైనారిటీ విద్యార్థుల రెన్యువల్ దరఖాస్తులపై దృష్టి సారించాలని అన్నారు. ఈ విద్యా సం. స్కాలర్ షిప్ ల వెరిఫికేషన్ కు కొత్త వెబ్ సైట్ ద్వారా వెరిఫై చేసి ఆధార్ అథెంటికేషన్ కు పంపించాలని తెలిపారు. విద్యార్థుల రెన్యువల్, ఫ్రెష్ స్కాలర్ షిప్ లను ఆన్ లైన్ వెరిఫికేషన్ చేసి, విద్యార్థులచే ఆధార్ అథెంటికేషన్ చేయించాలని, తర్వాత బల్క్ బార్ కోడ్ ప్రింట్ తీసి దరఖాస్తులను సంబంధిత వెల్ఫేర్ అధికారులకు సమర్పించాలని సూచించారు.

## జిల్లా గ్రంధాలయ సంస్థ నూతన చైర్మన్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన కొంగరకలాన్ తెరాస నాయకులు



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 5ప్రజాపాలన ప్రతినిధి: ఆధిబట్ల మున్సిపాలిటీ రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ నూతన చైర్మన్ గా నియమితులైన సత్తువెంకటరమణారెడ్డి అన్న గారిని తెరాస నాయకులు ఆదిభట్ల మున్సిపాలిటీ 5వ వార్డు కౌన్సిలర్ బివనం శ్రీనివాస్అన్న గారితో కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది... ఈ కార్యక్రమం లో తెరాస విద్యార్థి విభాగం ఇబ్రహింపట్నం నియోజకవర్గం ఉపాధ్యక్షులు నర్శగళ్ళ ప్రవీణ్ , మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు కాకి మహేందర్ ,8వ వార్డు అధ్యక్షులు గోధాసు మదు పాల్గొన్నారు

## డివిజన్ అభివృద్ధి కార్యక్రమాలపై ఉప్పల్ డిసితో చర్చించిన కార్పొరేటర్ శ్రీవాణి వెంకటరావు



మేడిపల్లి, డిసెంబర్ 5 (ప్రజాపాలన ప్రతినిధి):రామంతాపూర్ డివిజన్ అభివృద్ధి కార్యక్రమాలపై స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు ఉప్పల్ మున్సిపల్ డిప్యూటీ కమీషనర్ అరుణ కుమార్ ను కలిసి పలు కార్యక్రమాల పైన చర్చించడం జరిగింది. రామంతాపూర్లో నిర్మించినటువంటి మల్టీ లెవెల్ ఫంక్షన్ హాల్ ను ప్రజలకు అందుబాటులోకి తేవాలని, కోవిడ్ కారణంగా నిలిచిపోయిన శుభోదయం రామంతాపూర్ అనే కార్యక్రమాన్ని మళ్లీ నిర్వహించాలని కార్పొరేటర్ డిసిని కోరారు. స్పందించిన డిసి అరుణకుమారి మల్టీ లెవెల్ ఫంక్షన్ హాల్ ఈనెల 8వ తేదీన పూజా అనంతరం ప్రజలకు అందుబాటులో తెస్తామని, శుభోదయం రామంతాపూర్ కార్యక్రమాన్ని కూడా ఈ నెల నుండి మొదలు పెడదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు బండారు వెంకటరావు పాల్గొన్నారు.

## కన్నాపూర్ రైతు వేదికలో ప్రపంచ మృత్తిక దినోత్సవం



శంకరపట్నం డిసెంబర్ 05 ప్రజాపాలన :ప్రపంచ మృతిక దినోత్సవం అని పురస్కరించుకొని శంకరపట్నం మండల కేంద్రంలోని కేశపట్నం మొలంగూర్ తాడికల్ కన్నాపూర్ మెట్టుపల్లి క్లస్టర్ వేదికల్లో ప్రపంచ మృత్తిక దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కన్నాపూర్ మొలంగూర్ క్లస్టర్ రైతు వేదిక కు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వ్యవసాయ అధికారి వి శ్రీధర్ మాట్లాడుతూ రైతులకు నేల యొక్క నాణ్యత ప్రాముఖ్యతను వివరించారు నేలకు రైతుకు ఉన్న అనుబంధాన్ని వివరించారు. అధిక ఎరువులు పురుగు మందులు వాడకం వాడడం వల్ల నేల నాణ్యత తగ్గి నేల కాలుష్యం అవుతుందని నేల ఆరోగ్యం కోసం పచ్చిరొట్ట పైరులైన జనుము, జీలుగా, పెసర, సాగు చేసుకోవాలని సూచించారు. రాబోయే తరాల వారి కోసం ఆరోగ్యకరమైన జీవితానికి ఆరోగ్యకరమైన నేలలు అందించాల్సిన బాధ్యత ఈనాడు రైతులపై ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్ శ్రీనివాస్,ఏ. ఈ. ఓ రాజ్ కుమార్,శైలజ, లక్ష్మీ ప్రసన్న, శ్రావణి,సుమలత రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ నిమ్మచెట్టి వీరస్వామి జిల్లా రైతుబంధు సమితి సభ్యులు అంతం తిరుపతిరెడ్డి సర్పంచ్ ఎంపీటీసీలు గ్రామ రైతు అనుభ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ మరియు రైతులు పాల్గొన్నారు

# రైతు వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ కలెక్టరేట్ ముట్టడి: కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 5 ప్రజాపాలన ప్రతినిధి.టీపీసీసీ అధ్యక్షులు ఏనుముల రేవంత్ రెడ్డి పిలుపు మేరకు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని 4 మండలాలు, 4 మున్సిపాలిటీల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, యువజన నాయకులు పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై, రైతుల సమస్యల పరిష్కారానికై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం నిరసన ధర్నా లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ మంత్రి కొండ్రు పుష్పలత, మాజి ఎమ్మెల్యే కోదండ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మల్ రెడ్డి రంగారెడ్డి, టిపిసిసి సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి, దండెం రాంరెడ్డి పాల్గొని రైతాంగ సమస్యలు, పోడు భూములు, ధరణి పోర్టల్ తదితర విషయాలపై ప్రభుత్వం చేస్తున్నటు వంటి అరాచకాలపై మండిపడ్డారు. అదేవిదంగా పోడు భూముల బాధితులు, ధరణి పోర్టల్ బాధితులు, రుణమాఫీ జరగని రైతులు, రైతు భీమా, రైతు బంధు బాధితులు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతు సంక్షేమం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అందుకే రైతుల కోసం, రైతు సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పోరాటం చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ పాలనలో రైతులు అరిగొస పడుతున్నారు. పంట పండించేందుకు పెట్టుబడి సాయం ఇవ్వట్లేదు, అప్పుచేసి పండించిన పంటకు మద్దతు ధర ఇవ్వడం లేదు, రుణాలు లేవు, రుణ మాఫీ చేయట్లేదు, రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ ద్వారా నిరుపేద రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, రైతులకు భూమిపై హక్కు అనేది లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పోడు రైతుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన కెసిఆర్ ప్రభుత్వం పోడు రైతుల భూములు దౌర్జన్యంగా లాక్కొని హింసిస్తున్నారని ఆరోపించారు . తక్షణమే రైతులుఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలపై అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. 2023 లో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వం వస్తె రైతు రాజ్యం వచ్చినట్టే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్ రద్దు చేస్తాం, అన్ని పంటలకు మద్దతు ధర కల్పిస్తాం, ఏకకాలంలో 2 లక్షల రుణ మాఫీ చేస్తాం, పోడు రైతులకు అన్ని యాజమాన్య హక్కులు కల్పిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోదండ రెడ్డి , డీసీసీ అధ్యక్షులు చల్లా నరసింహ రెడ్డి , సీనియర్ నాయకులు ఈసీ శేకర్ గౌడ్, కొత్త కురుమ శివకుమార్ జెడ్ పి టి సి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి, శంకర్, మల్లేష్, చేతల్ల సంజీవ, స్టేట్ కిసాన్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గుండ్ల వెంకట్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కళ్లెం శ్రీధర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ దేసారం జగన్ మోహన్ గౌడ్, యూత్ కాంగ్రెస్ సౌండ్ శ్రీను, వార్డు మెంబర్ రాహుల్ కాంటేకర్, ఉషియరి మధు, రాంబాబు, హతిరామ్, నర్సింహ్మా, అక్షయ్ రెడ్డి, శ్రీకాంత్, అఖిల్, సీనియర్ నాయకులు, కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, ఈర్లపల్లి వెంకటరెడ్డి, మహిళ అధ్యక్షురాళ్ళు, మహిళ కార్యకర్తలు, యువజన నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, రైతులు, ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థులకు పోషక ఆహారంపై అవగాహన కల్పించాలి: ఊరేళ్ళ సర్పంచ్ మహమ్మద్ జాంగిర్



చేవెళ్ల డిసెంబర్ 5 (ప్రజా పాలన):జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఊరెళ్ల లో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం....జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఊరెళ్ళలో సోమవారం రోజు విద్యార్థుల చేత ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మహమ్మద్ జహంగీర్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన పిల్లలకు పోషకాహారం పట్ల సరైన అవగాహన కలుగుతుందని అన్నారు. ప్రస్తుత రోజుల్లో మార్కెట్లలో లభ్యమవుతున్న రెడీమేడ్ ఆహార పదార్థాల పట్ల జనం ఎక్కువగా ఆకర్షితులు అవుతున్నారని దీనిలో వివిధ కలుషితాలు కలపడం వలన అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు.సాంప్రదాయ పద్ధతుల ద్వారా తయారు చేసే ఆహార పదార్థాలు ఆరోగ్యానికి మంచివని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ గారు అన్నారు. ఆహార పదార్థాల తయారీలో వాడే దినుసులు, వివిధ రకాల ఆహార పదార్థాల తయారీ విధానం మరియు వాటిలో ఉండే పోషకాల గురించి ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు చాలా చక్కగా అర్థవంతంగా అవగాహన కల్పించవచ్చని అన్నారు. సుమారుగా 60 మంది విద్యార్థులు ఈ ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొన్నారు.వివిధ ఆహార పదార్థాలను తయారు చేయడమే కాకుండా వాటి ప్రాముఖ్యత మరియు పోషక విలువల గురించి చాలా చక్కగా వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని చాలా ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు,కృష్ణ ప్రకాశ్ రెడ్డి, అక్బర్, శ్రీశైలం, చాముండేశ్వరి, నర్మదా, భాగ్యలక్ష్మి, శ్రీలత పాల్గొన్నారు

## డ్రైనేజీలలోని పూడిక మట్టిని తీయండి :బోయపల్లి ఎస్సీ, ఎస్టీ కాలనీవాసుల విజ్ఞప్తి



బెల్లంపల్లి డిసెంబర్ 5 ప్రజా పాలన ప్రతినిధి: మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం బోయపల్లి గ్రామ పంచాయతీలోని ఎస్సీ, ఎస్టీ కాలనీలలో గతంలో నిర్మించిన డ్రైనేజీలు పూర్తిగా మట్టిలో కూడుకుపోయి, డ్రైనేజీ వ్యవస్థ పాడై పోవడం వల్ల, నీరు ఇండ్ల మధ్యలోనే నిల్వ ఉండి, గ్రామస్తులు అనారోగ్యాల బారిన పడుతున్నారని, వెంటనే కాలనీల్లో నూతన డ్రైనేజీలను ఏర్పాటు చేయాలని జిల్లా బిజెపి అధికార ప్రతినిధి, శ్రీకృష్ణదేవరాయలు స్థానిక ఎంపీడీవోకు సోమవారం విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ఎస్సీ, ఎస్టీ కాలనీలలో, ఇండ్ల ముందే మురికి నీరు నిల్వ ఉండడం వలన పేద ప్రజలంతా అనారోగ్యాల బారిన పడి ఇబ్బందులు పడుతున్నారని, గ్రామపంచాయతీ అధికారులు, మండల అధికారులు, తక్షణమే స్పందించి డ్రైనేజీ వ్యవస్థను వెంటనే పునరుద్ధరించాలని, సమస్యలు తిరిగి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## రాజ్‌భవన్ ముట్టడిని విజయవంతం చేయండి

## సిపిఐ బెల్లంపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ రేగుంట చంద్రశేఖర్



బెల్లంపల్లి డిసెంబర్ 5 ప్రజా పాలన ప్రతినిధి: డిసెంబర్ 7వ తేదీన జరుగు చలో రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ బెల్లంపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ రేగుంట చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు. బెల్లంపల్లి నియోజకవర్గం లోని తాండూర్ మండలంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు, గవర్నర్ వ్యవస్థ బ్రిటిష్ కాలం నుండి ప్రజాతంత్ర ,ప్రభుత్వాలు లేకుండా పరిపాలన సాగిస్తున్న క్రమంలో స్వాతంత్రం వచ్చిన తరువాత కూడా.. ముఖ్యంగా బీజేపీ ప్రభుత్వం ఎనిమిదేళ్ల నుండి ఈ గవర్నర్ వ్యవస్థను ఏజెంట్లుగా మార్చుకొని దేశవ్యాప్తంగా బిజెపేతర రాష్ట్ర ప్రభుత్వాలు కలిగిన కేరళ తమిళనాడు పుదుచ్చేరి ఢిల్లీ తెలంగాణ లాంటి రాష్ట్రాలలో ఎమ్మెల్యేలనుకుంటూ ప్రజాస్వామ్యాన్ని కూల దోస్తు ఆ ప్రభుత్వాన్ని పడగొడుతూ మత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్రలో భాగంగా గవర్నర్ వ్యవస్థ పని చేస్తున్నదని, ఆయా రాష్ట్రాల అభివృద్ధిలో భాగంగా ప్రవేశపెట్టిన బిల్లులను కూడా ఆమోదించకుండా బిజెపి ప్రభుత్వం చేతుల్లో కీలుబొమ్మగా మారిన గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మామిడాల రాజేశం, బయ్య మొగిలి, భాస్కర్, మల్లయ్య, పట్టి శంకర్ ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన మధిర పోలీస్



మధిర రూరల్ డిసెంబర్ 5 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు మధిర సీఐ మురళి ఆదేశాలతో పోలీస్ సిబ్బంది పాఠశాలలకు వెళ్లి విద్యార్థుల ప్రవర్తనపై ఆరావిద్యార్థుల కదలకపై దృష్టి సారించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించిన పోలీసులుమధిర సీఐ మురళి చర్యలను అభినందించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులవిద్యార్థులు మత్తు పదార్థాలకు చెడు అలవాట్లకు దూరంగా ఉండేందుకు మధిర పోలీస్ శాఖ వినూత్నమైన కార్యక్రమాన్ని చేపట్టింది.సీఐ ఒడ్డేపల్లి మురళి శాంతి భద్రతల కాపాడటంలో విధి నిర్వహణలో ముక్కు సూటిగా ఉంటూ నిజాయితీపరుడుగా జిల్లా పోలీస్ శాఖలో పేరు ఉంది. రాష్ట్రంలో పలు విద్యాలయాల్లో విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసవుతున్నారని పత్రికల్లో కథనాలు వస్తున్న తరుణంలో మధిర పోలీస్ శాఖ దీనిపై ప్రత్యేక దృష్టి సారించింది. దీనిలో భాగంగా మధిర సీఐ మురళి ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంది పాఠశాలలకు వెళ్లి ప్రధానోపాధ్యాయులు కలిసి విద్యార్థుల ప్రవర్తన పై ఆరా తీస్తున్నారు. ఇకనుండి విద్యార్థుల నడవడికపై తప్పనిసరిగా ఉపాధ్యాయుల దృష్టి సారించాలని పోలీసులు కోరారు. విద్యార్థుల నడవడకపై అనుమానం ఉంటే వెంటనే తల్లిదండ్రులను పిలిపించాలని వారు సూచించారు. మధిర పోలీస్ శాఖ తీసుకున్న చర్యలపై సిఐ మురళి మాట్లాడుతూ విద్యార్థులు తెలిసి తెలియక మత్తు పదార్థాలకు బానిస అవుతున్నారని దీనిని ప్రాథమిక దశలోనే అడ్డుకోవాలని లక్ష్యంతో విద్యార్థులకు ఉపాధ్యాయులకు మధిర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు తల్లిదండ్రులు కూడా తన పిల్లలు ఎటువంటి వారితో స్నేహం చేస్తున్నారో దృష్టి సారించాలన్నారు. పిల్లలకు వీలైనంత వరకు ఫోన్లు దూరంగా ఉంచాలని ఒకవేళ కంపల్సరిగా ఫోను ఇవ్వాల్సి వస్తే పిల్లల వాడుతున్న ఫోన్ పై కూడా నిఘా ఉంచాలని ఆయన సూచించారు.

## ప్రతి ఒక్కరైతు నేలలను రక్షించుకోవాలి..




తల్లాడ, డిసెంబర్ 5 (ప్రజా పాలన న్యూస్): సమాజంలో ప్రతిఒక్క రైతు నేలలను సంరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి షేక్. హసీనా సూచించారు. సోమవారం అన్నారుగూడెం రైతువేదికలో ప్రపంచ మృత్తిక (నేల) దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ భూమిని రక్షించుకోవడం ద్వారా పంటల్లో దిగుబడులు పెరుగుతాయన్నారు. నేలపై పంట మార్పిడితో పాటు సేంద్రియ ఎరువులను వాడాలన్నారు. రైతులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మనందరం నేలతల్లిని కాపాడుకోవాలి



చేవెళ్ల డిసెంబర్ 5, (ప్రజాపాలన): భూమి సారవంతంగా ఉంటేనే పంటలు బాగా పండుతాయి అని మనందరం నెల తల్లిని కాపాడుకోవాలని. (ప్రపంచ మృతిక నెల) దినోత్సవం పురస్కరించుకొని సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కాల యాదయ్య మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం పంటకు పెట్టుబడి సాయంగా ఎకరాకు ఐదువేల రూపాయలుఅందజేస్తుందని, రైతు బీమా పథకం, గిట్టుబాటు ధర, విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, మాట్లాడుతూ రైతులు సేంద్రియ ఎరువులు వాడడం వల్ల అధిక దిగుబడి వచ్చి ఆర్థిక అభివృద్ధికి మాటలు వేసి విదంగా రైతులకు అవగాహనా కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో ఎమ్ సి చైర్మన్ మిట్ట వెంకట రంగారెడ్డి, జడ్పిటిసి మాలతి కృష్ణారెడ్డి, ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి, ఎంపీపీ కర్నె శివప్రసాద్,వ్యవసాయ జిల్లా అధికారి గీతారెడ్డి, ఏ డి ఏ రమాదేవి, శాస్త్రవేత్త ప్రవీణ్, ఏ ఓ తులసి ఇతరులు పాల్గొన్నారు.

## భగీరథ కార్మికుల 3 నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ధర్నా: సిఐటియు జిల్లా అధ్యక్షుడు లోకేష్




ఆసిఫాబాద్ జిల్లా డిసెంబర్ 5 (ప్రజాపాలన,ప్రతినిధి, సురేష్ చారి) : మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికుల 3 నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని మిషన్ భగీరథ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్ మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్, బెల్లంపల్లి, ఆసిఫాబాద్,జిల్లా వ్యాప్తంగా ఉన్న మిషన్ భగీరథ కాంటాక్ట్ కార్మికుల 3 నెలల పెండింగ్ వేతనాలు, ప్రయాణ చార్జీలు, బండి పెట్రోల్ బిల్లు5 వేలు చెల్లించి, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికులతో శ్రమ చేయించి వేతనాలు పెండింగ్లో పెట్టడం సరి కాదని, పెండింగ్లో ఉన్న వేతనాలు సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి సమస్యల పరిష్కరించే వరకు పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. రేపు కలెక్టరేట్ కార్యాలయం యచ్చట కార్మికుల సమస్యలపై నిర్వహించే కార్మికులంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో భగీరథ కాంట్రాక్టర్ కార్మిక సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రణయ్, వాకిలి మండలం నుండి సురేష్, హరీష్, పరమేష్, గౌతమ్ బాలేష్ తదితరులు పాల్గొన్నారు.


# ప్రజాపాలన

**జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.**

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | | | |
|---|---|---|---|---|
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్య.శ్రీను | - | బోనకల్ | - | 8688810293 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీపట్నం | - | 9618028334 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9000178307 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| టి.సురేష్ చారీ | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| డి.భాస్కర్ | - | బెల్లంపల్లి | - | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - | జన్నారం రూరల్ | - | 9493314399 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| గొడ్లబాబూరావు | - | తల్లాడ | - | 9848236015 |
| ఎల్.వెంకట్ | - | మందమర్రి | - | 8106891666 |
| మహమ్మద్ హాఫీజుద్దీన్ | - | కేతనపల్లి | - | 9701844456 |
| సాయిబాబు | - | భద్రాద్రి కొత్తగూడెం | - | 9603149645 |
| ఎన్.బండయ్య | - | చేవెళ్ల | - | 9959032940 |
| నరేందర్ | - | చేవెళ్ల | - | 9490148304 |
| ఎం.పరమేష్ | - | శంకరపల్లి | - | 7989723793 |
| ఊదిరి మహేష్ | - | చౌటుప్పల్ | - | 9550941419 |
| జి.అర్జున్ | - | శంకరపట్నం | - | 7386777544 |
| ఎం.యాదయ్య | - | చేవేళ్ల నియోజకవర్గం | - | 8328236516 |
| ఎం.మురళీ | - | షాబాద్ | - | 9989770468 |


# ఘనంగా ప్రపంచం మృత్తిక దినోత్సవం

**జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్**



వికారాబాద్ బ్యూరో 5 డిసెంబర్ ప్రజా పాలన : ప్రపంచ మృత్తిక దినోత్సవం సందర్భంగా వికారాబాద్ మండలం నారాయణపూర్ రైతు వేదికలో రైతులకు నేలల సంరక్షణ, యాజమాన్యం గురించి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించామని జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పంటలలో అధిక దిగుబడులు పొందేందుకు సిఫారసుకు మించి రసాయనిక ఎరువులు, పురుగు మందులు, కలుపు నివారణ మందులు వాడడం వలన భూసారం తగ్గుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నేలలు క్షీణతకు గురవడమే కాకుండా రసాయనాల పంట ఉత్పత్తుల ద్వారా ఆహారంలోకి చేరి మానవాళి ఆరోగ్యంపై చెడు ప్రభావాలు చూపుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు సేంద్రీయ, జీవన ఎరువుల వాడకం, రెండు పంటల కోసారైన పంట మార్పిడి పాటించడం, వరి కొయ్యలను, వ్యర్థాలను కాల్చి వెయ్యకుండా రోటవేటర్ తదితర పరికరాలతో నేల లోనికి కలియదున్ని నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా రైతుబంధు సమితి కొ- ఆర్డినేటర్ రాంరెడ్డి మాట్లాడుతూ పొలాల గట్ల పైన చెట్ల పెంపకం ద్వారా నేల కోతను అరికట్టి వర్మి కంపోస్ట్, పచ్చి రొట్ట పైర్ల పెంపకం ద్వారా నేల సారాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎరువాక కేంద్రం డా. యమున మాట్లాడుతూ భూసారాన్ని పరీక్ష ద్వారా విశ్లేషించి దానికి అనుగుణంగా ఎరువులను సమతుల్యంగా వాడుకోవాలన్నారు. సిఫారసు చేసిన పోషకాలను 50-60 శాంతం రసాయనిక ఎరువుల రూపం లోను, మిగిలిన బాగం సేంద్రీయ ఎరువుల రూపంలోను వాడుకోవడం ద్వారా భూ సారం పరిరక్షించగలం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు సమితి కొ- ఆర్డినేటర్ వెంకటయ్య, వికారాబాద్ ఎంపీడీఓ సత్తయ్య, పెండ్లిమడుగు సర్పంచ్ బుచ్చిరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి అనిల్, రైతు బంధు సమితి సభ్యులు, వివిద గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## వడ్డెరులకు రావలసిన వాటా ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 5ప్రజాపాలన ప్రతినిధి: అబులాపూర్మెట్ మండలం పరిధిలోని తొర్రూర్ జరిగిన సమావేశం వడ్డెర్ల ఆత్మగౌరవ సభ 05-12-2022 నాడు బండరాల 268 సర్వేనెంబర్ గురించి పది గ్రామాల ప్రజలకు రావాల్సిన వాటా కోసం 670 ఎకరాల 29 గుంటలు గత ప్రభుత్వం 2004లో మైనింగ్ జోన్ ఏర్పాటు చేయడం జరిగినది వడ్డెర్లకు 10 శాతం 66 ఎకరాల 43 గుంటల భూమిని అబ్దుల్లాపూర్మెట్ మండలంలోని 10 గ్రామాల వడ్డెర ప్రజలకు ప్రజలకు ఇవ్వడంజరిగింది బండరాల గ్రామం ఒకే గ్రామానికి ఇవ్వడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి దీని తక్షణమే విరమించుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్న వడ్డెర సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంది గోటి ఎల్లయ్య , అదేవిధంగా ఈ విషయం మీద మాజీ సర్పంచ్ మెకం అంజయ్య మాట్లాడుతూ వడ్డెర కులస్తులకు రావాల్సిన వాటా కోసం నా వంతు సహాయ సహకారాలు అందిస్తూ ప్రభుత్వాన్ని నిలదీస్తామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు అబ్లాపూర్ మెట్ మండల్ వడ్డెర సంఘం అధ్యక్షులు ఈ సురేష్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ వడ్డెర సంఘం అధ్యక్షుడు రమేష్, తొర్రూర్ గ్రామ వడ్డెర సంఘం కమిటీని ఎన్నుకోవడం జరిగినది గ్రామ అధ్యక్షుడిగా సంపంగి నాగరాజు ఉపాధ్యక్షుడిగా సాతులమారి ప్రధాన కార్యదర్శిగా ఎం హనుమంతు జాయింట్ సెక్రటరీగా శివ సలహాదారులుగా ఎం నాగరాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు శాగా రమేష్, బాలాజీ ,శాంతులు హనుమంతు, యాదయ్య, వెంకటేష్, నీల్గల్, రాజు, హనుమంతు, బాబు ,మహిళలు యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు,

## మనిషి ఉనికికి, జీవనానికి మట్టి మూలాధారం:జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు



మధిర రూరల్ డిసెంబర్ 5 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో వ్యవసాయక శాఖ ఆధ్వర్యంలోమనిషి ఉనికికి, జీవనానికి మట్టి మూలాధారం అని ఆరోగ్యవంతమైన నేల ఉన్నప్పుడే ప్రపంచ వ్యాప్తంగా జనాభా ను పోషించడానికి కావాల్సిన ఆహారోత్పత్తి సాధ్యం అవుతుందని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు సోమవారం నాడు మధిర పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు నందు ఉన్న రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ మృత్తిక (నేల) దినోత్సవ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా అక్కడ జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మానవాళికి అందే ఆహారంలో 95% శాతాన్ని నేల అందిస్తుందని మిగిలిన 5% శాతం సముద్రాలు, నదులు మొదలైన వాటి నుంచి లభిస్తుందన్నారు అందుకే నేలను కాపాడుకునే లక్ష్యాలు నిర్దేశించుకునేందుకు ప్రతి ఏటా డిసెంబర్ 5వ తేదీన ప్రపంచ మృత్తిక దినోత్సవం జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. నేల సహజత్వం కాపాడటానికి ప్రజలందరికీ ఆహార భద్రత కల్పించడానికి అలానే పేదరిక నిర్మూలనకు కృషి చేసిన థాయిలాండ్ రాజు భూమిబోల్ గారి జయంతిని ప్రపంచ మృత్తిక దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ రంగం పై ప్రత్యేక దృష్టి సారించారని అందులో బాగంగా రైతుకు అండగా ఉండేందుకు రైతు బంధు, రైతు బీమా , ఉచిత విద్యుత్ సరఫరా, పంట కొనుగోలు లాంటి ఎన్నో విప్లవాత్మకమైన సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని గుర్తు చేశారు అలానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం కేసీఆర్ చొరవతో రాష్ట్రంలో అటవీ శాతం పెరిగిందని తెలిపారు కార్యక్రమంలో పలువురు వ్యవసాయ శాఖ అధికారుల్ను ఏడివెంకటేశ్వరరావు, మాజీ మార్కెట్ చైర్మన్ నాగేశ్వరరావు ఆత్మమ కమిటీ చైర్మన్ కోటేశ్వరరావు మండల రైత్ను బంధు సభ్యులు చావా వేణుప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## లింగ వివక్షత లేని సమాజం కోసం జాతీయ ఉద్యమం



ఆసిఫాబాద్ జిల్లా డిసెంబర్ 5 (ప్రజాపాలన,ప్రతినిది) :జిల్లా పోలీస్ కార్యాలయంలో లింగ వివక్షత లేని సమాజం కోసం జాతీయ ఉద్యమం 2022 పోస్టర్ ను జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్ సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ సురేష్ కుమార్ మాట్లాడుతూ లింగ వివక్షత లేని సమాజ ఏర్పాటు కోసం షీ టీంలు పనిచేస్తున్నాయని ఎస్పీ పేర్కొన్నారు. విద్యార్థులు మహిళలపై హింస ఈవ్ టీజింగ్ సైబర్ క్రైమ్ లకు ఎవరైనా గురి అయినట్లయితే వెంటనే షీ టీం ను సంప్రదించాలని సూచించారు ఏదైనా అత్యాసర సమయంలో డయాల్ 100 కు కాల్ చేయాలని, లేదా షీ టీం ఆసిఫాబాద్ 8333986783 నెంబర్ కు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి.సి.ఆర్.బి సి.ఐ శ్రీనివాస్, ఎస్.బి సి.ఐ సుధాకర్, ఆసిఫాబాద్ సి.ఐ రాణా ప్రతాప్, ఆసిఫాబాద్ షి టీం ఇంఛార్జి సునీత, షి టీం సభ్యులు స్వప్న, శ్రీలత లు పాల్గొన్నారు .

## టీయూడబ్ల్యూజే మధిర డివిజన్ నూతన కమిటీ ఎన్నిక. అధ్యక్షుడిగా ధనిశెట్టి కార్యదర్శిగా తుమ్మరపు



మధిర డిసెంబర్ 5 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు స్థానిక శ్రీరస్తు ఫంక్షన్ హాల్. టీయూడబ్ల్యూజే మధిర డివిజన్ నూతన కమిటీని సోమవారం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ సమక్షంలో ఏకగ్రీవంగా కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా :ధనిశెట్టి శ్రీనివాసరావు (వెలుగు)ప్రధాన కార్యదర్శిగా: తమ్మారపు బ్రహ్మం(నమస్తే తెలంగాణ) ఉపాధ్యక్షులుగా:చెల్లా శ్రీనివాసరెడ్డి(ప్రెస్ మీడియా) , రేగళ్ళ శ్రీనివాసరావు( సూర్య), సురభి వెంకన్న(సాక్షి), వేముల నవీన్(టీ మీడియాసహాయ కార్యదర్శులుగా: పసుపులేటి నాగేంద్ర శ్రీనివాస్(ప్రజా పాలన), గంధం శ్రీనివాస్ రావు(సాక్షి), దోసపాటి విజయ్ (విజన్ ఆంధ్ర).కోశాధికారిగా: రావూరి కృష్ణ ప్రసాద్ (ప్రజా జ్యోతి)కార్యవర్గ సభ్యులుగా:జి రామారావు దేవిశెట్టి కృష్ణ యార్లగడ్డ శ్రీనివాసరావు బాణాల రామకృష్ణ, భూక్య శ్రీనివాసరావు ,పసుపులేటి మహేష్ , యారమల శ్రీనివాస్ రెడ్డి, ఈలప్రోలు కృష్ణారావు ,ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివరావు నాయకులు చిర్రా రవి ఉన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కార్యదర్శులు మాట్లాడుతూ జర్నలిస్టు సమస్యలపై పరిష్కారానికి మేము మా వంతు అన్ని రాజకీయ పార్టీలన్ను కలుపుకుంటూ జర్నలిస్టు సమస్యలను తీరుస్తామని ఏ జర్నలిస్ట్ కి ఆపదొచ్చిన ఆ సమయంలో ఆ జర్నలిస్ట్ కి మా వంతు మేమ్ము సహకారం అందిస్తామని జర్నలిస్టు సమస్యలన ఇళ్లల స్థలాల్ను హెల్త్ కార్డ్ అనే సమస్యలపై పరిష్కరిస్తామని వార్ను తెలిపారు మాకు సహకరించిన ప్రతి జర్నలిస్టు మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారుల్ను నూతన కమిటీకి స్వాగతంపలుకుతూ వివిధ సంస్థల అధినేతలు రాజకీయ ప్రముఖులు నూతన కమిటీ సభ్యులు శుభాకాంక్షల్ను తెలుపుతున్నాను

## దళిత కుటుంబాల అభివృద్ధికి తెరాస కృషి: ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీరా రేఖనాయక్



జన్నారం, నవంబర్ 05, ప్రజాపాలన: పేద దళితుల జీవితాల్లో వెలుగులు నింపాలని సీఎం కెసిఆర్ దళిత బంధు పథకం ప్రవేశ పెట్టారని ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీరా రేఖనాయక్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం కెసిఆర్ ప్రారంభించిన ప్రతి పథకం దేశంలో సంచనలు సృష్టించాయిని అన్నారు. ప్రతి కుటుంబానికి తెరాసా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలం దక్కుతుందని అన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని ఇంధనపెల్లి, ముర్రిగూడెం గ్రామాల్లో పర్యటించి దళిత ప్రజలకు దళిత బంధు పథకం గురించి విశ్లేషించారు. దళారులను నమ్మొద్దు అని ఎవరైనా పథకం ఇప్పిస్తాం అని మోసపూరిత మాటలు చెబితే తన దృష్టికి తీసుకొని రావాలని ఎమ్మెల్యే అజ్మీరా రేఖనాయక్ సూచించారు. అనంతరం గ్రామాలలో జరుగుతున్న పనులను అధికారుల పనితీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుర్రం రాజారాం రెడ్డి, ప్రధాన కార్యదర్శి సిలువ జనార్ధన్, వైస్ ఎంపీపీ వినయ్ కుమార్, ముత్యం సతీష్, జన్నారం మండల ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి: జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్




మధిర రూరల్ డిసెంబర్ 5 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో డివిజన్మొదటి మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొని.జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజునూతన కమిటీ ఎన్నికరాష్ట్రంలో జర్నలి సంక్షేమానికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా పరిషత్ చైర్మన్ అన్నారు. సోమవారం మధిర మండల పరిధిలోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ మధు రెడ్డి డివిజన్ మొదటి మహాసభ ధనిశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ఈ సందర్భంగ్గా మాట్లాడుతూ టి డబ్ల్యూ జే ఎఫ్ ఆధ్వర్యంలో ప్రెస్ అకాడమీ చైర్మన్ జర్నలిస్టులకు సంక్షేమ నిధి సీఎం కేసీఆర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇల్లు హెల్త్ కార్డులు ఇచ్చేందుకు సంసిద్ధంగా ఉందన్నారు. అంతేకాకుండా దళిత జర్నలిస్టులకు దళిత బంధు పథకాన్ని అమలు చేసేందుకు ఇప్పటికే ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తుందన్నారు. నాడు జర్నలిస్టులకు అందని ఆదరణ తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ప్రత్యేక సదుపాయాలను కల్పించిందన్నారు. రోజుల్లో జర్నలిస్టులకు ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను అందించే విధంగా కృషి చేయడం వార్ను తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన నాగేశ్వరావు ఆత్మ కమిటీ చైర్మన్ కోటేశ్వరావు యూనియన్ నాయకులు ఆకుతోట ఆదినారాయణ సాంబశివరావు రవి జర్నలిస్టులు పాల్గొన్నారు

## బతికున్న రైతును ఆదుకోకుండా..

# చచ్చిన రైతుకు ఆర్థిక సాయమా...?



### వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ ధర్నా

### టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ధరణి సమస్యలపై ఘాటు విమర్శ

వికారాబాద్ బ్యూరో ఐదు డిసెంబర్ ప్రజా పాలన : పంట నష్టపరిహారము ఇవ్వకుండా చచ్చినోడికి ఆర్థిక సాయం ఎందుకని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో ధరణి సమస్యల పరిష్కారంపై చేపట్టిన ధర్నా కార్యక్రమానికి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫామ్ హౌజ్ లో నిద్రపోతున్న సీఎం కేసీఆర్ ను నిద్ర లేపేందుకు మూడింతల నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందేమోనని సందేహం వ్యక్తం చేశారు. ధరణి సమస్యలపై పోరాడేందుకు మూడు అంచల విధానాన్ని అమలు పరుస్తున్నామని వివరించారు. మూడు అంచెల నిరసన కార్యక్రమాలలో భాగంగా మండల, నియోజకవర్గం, జిల్లా స్థాయిలలో నిరసన కార్యక్రమాలను దిగ్విజయంగా పూర్తి చేశామన్నారు. పోడు భూముల సమస్యలతో పాటు ధరణి సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమేశ్ కుమార్ కు వినతిపత్రం ఇచ్చామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో 84 లక్షల మంది రైతులకు భూములు పంపిణీ చేశామని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ ధరణి పేరుతో పేదల భూములను లాక్కునేందుకు విశ్వ ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ భూములను టిఆర్ఎస్ ప్రభుత్వం లాక్కుని అమ్ముకుంటుందని ధ్వజమెత్తారు. 2018 సాధారణ ఎన్నికలలో సీఎం కేసీఆర్ రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి నేడు మడమతిప్పారని దెప్పి పొడిచారు. అమ్ముడుపోయిన ఎమ్మెల్యేలు మళ్లీ అమ్ముడుపోవడం విచిత్ర పోకడని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో 80,000 మంది రైతులకు రైతు బీమా అందించామని సీఎం కేసీఆర్ ఘనంగా చెప్పుకోవడం అంటే 80,000 మంది రైతులను టిఆర్ఎస్ ప్రభుత్వం చంపిందని ఘాటుగా స్పందించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పటినుండి ఇప్పటివరకు చనిపోయిన రైతు కుటుంబాలను కేసీఆర్ పరామర్శించిన పాపాన పోలేదని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాణహిత చేవెళ్లను పేరు మార్చి కాలేశ్వరం పేరుతో కెసిఆర్ తన ఫామ్ హౌస్ కు తరలించుకున్నాడని విమర్శించారు. టిఆర్ఎస్ ప్రభుత్వానికి చరమగీతం పాడాల్సిన ఆవశ్యకత ఉందని చెప్పారు. రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసి ప్రజల పక్షాన నిలుస్తుందని భరోసా కల్పించారు. రైతుల పట్ల టిఆర్ఎస్ ప్రభుత్వం ఆలంబిస్తున్న ధోరణి మార్చుకోవాలని హితోపలికారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు పరిగి మాజీ ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి పిఎసిఎస్ మాజీ చైర్మన్ కిషన్ నాయక్ కిసాన్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు జగ్గరి రత్నారెడ్డి కోట మర్పల్లి గ్రామానికి చెందిన బ్లాక్ టు అధ్యక్షుడు మల్కనెల్లి కృష్ణారెడ్డి కౌన్సిలర్లు వివిధ మండల ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు చామల రఘుపతి రెడ్డి చాపల శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నేలని సజీవంగా ఉంచండి, నేల జీవవైవిధ్యాన్ని రక్షించండి

**రైతు శిక్షణ కేంద్ర వ్యవసాయ అధికారి కె అరుణ కుమారి**



బోనకల్, డిసెంబర్ 5 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని బోనకల్,రాయన్నపేట, ముష్టికుంట్ల, గోవిందాపురం(ఎల్),రావినూతల, చిన్నబీరవల్లి రైతు వేదికల నందు సోమవారం ప్రపంచ మృత్తిక దినోత్సవం సందర్భంగా రైతు సదస్సులను నిర్వహించడం జరిగింది. రైతు శిక్షణా కేంద్ర వ్యవసాయ అధికారి కె. అరుణ కుమారి మాట్లాడుతూ నేల ఆరోగ్య పరిరక్షణకు ఆహారభద్రత, ఆరోగ్యకరమైన పర్యావరణ వ్యవస్థలు మానవ శ్రేయస్సు కోసం నేల నాణ్యత యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. సేంద్రియ ఎరువుల వాడకం ద్వారా నేల జీవవైవిధ్యాన్ని పరిరక్షిస్తుందనీ, నేలలో తేమను పట్టి ఉంచే గుణం పెరుగుతుందనీ, రసాయనిక ఎరువుల మోతాదును వచ్చునని, ఎరువుల వినియోగ సామర్థ్యాన్ని పెంచవచ్చు, మేలుచేసే సూక్ష్మజీవులకు ఆహారం లభిస్తుందనీ తెలియజేశారు. పచ్చిరొట్ట ఎరువులు వాడకం ద్వారా నేల యొక్క భౌతిక,రసాయన జీవ సంబంధ లక్షణాలను మెరుగుపరుస్తుందనీ,జీవన ఎరువుల వినియోగం ద్వారా గాలిలోని నత్రజనిని స్థిరీకరించి భూసారం పెరగడంలో తోడ్పడుతుందనీ, దీని వలన సేంద్రియ కర్బన శాతం పెరుగుతుందనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఎర్రగుంట సాధన, ధారగాని కళ్యాణి, మరీదు త్రివేణి, బండి శ్రీకాంత్,గుగులోత్ గోపి,నాగినేని నాగసాయి,మండల రైతు బంధు సమితి అధ్యక్షులు వేమూరి ప్రసాద్, గ్రామ సర్పంచులు భూక్య సైదా నాయక్, కొమ్మినేని ఉపేందర్,పేరబత్తిని శాంతయ్య,మండలంలోని గ్రామ రైతు బంధు సమితి అధ్యక్షులు మోర్ల నరసింహారావు,పెద్దప్రోలు నాగేశ్వరరావు-వెనిగండ్ల మురళి,షేక్ జానిమియా,గుమ్మా నాగేశ్వరరావు,పండగ సీతారాములు, గ్రామ ఉప సర్పంచులు,ఎంపీటీసీలు,కలకోట సహకార సంఘము చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు,వైస్ ఎంపిపి గుగులోత్ రమేష్ , ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## వికారాబాద్ అభివృద్ధికి సహకరించండి



వికారాబాద్ బ్యూరో 5 డిసెంబర్ ప్రజా పాలన : వికారాబాద్ ప్రాంతం అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర మున్సిపల్ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి చేశామని చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికారాబాద్ నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా రైల్వే వంతెన నిర్మాణం, అనంతగిరి పర్యాటక కేంద్రం, శ్రీ అనంతపద్మనాభ స్వామి వారి ఆలయ అభివృద్ధి, మొదలైన అభివృద్ధి అంశాలపై చర్చించారు. సానుకూలంగా స్పందించిన కేటిఆర్ త్వరలో టీం పర్యటిస్తుందని, వికారాబాద్ అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారని స్పష్టం చేశారు.

## సమస్య మీది పరిష్కారం మాది

**ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం**

**రాజకీయాలకు అతీత సమస్యలు పరిష్కారం**

**డయల్ యువర్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్**



వికారాబాద్ బ్యూరో 05 డిసెంబర్ ప్రజాపాలన : రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యలను పరిష్కరించడమే డయల్ యువర్ చైర్ పర్సన్ లక్ష్యమని మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్ అన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ చైర్ పర్సన్ కార్యక్రమంలో భాగంగా 20 ఫిర్యాదులు వచ్చినవని స్పష్టం చేశారు. డయల్ యువర్ చైర్ పర్సన్ కార్యక్రమం అనంతరం మీడియాతో చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ మాట్లాడారు. డయల్ యువర్ చైర్ పర్సన్ విలువైన సమయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మున్సిపల్ పరిధిలోని 34 వార్డులలో గల అపరిష్కృత సమస్యల గురించి ప్రజలు తెలపాలని హితవు పలికారు. 24వ వార్డులో పార్కు, కాంపౌండ్ వాల్ నిర్మాణాలు పూర్తి చేయాలని, బ్రిలియంట్ స్కూల్ సమీపంలో ఉన్న బావిపై జాలి ఏర్పాటు కోసం చైర్ పర్సన్ దృష్టికి తెచ్చారు. 4వ వార్డులో అండర్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని సూచించారని వివరించారు. 16వ వార్డులో మోరీలను శుభ్రం చేయాలని ఫిర్యాదు చేశారు. 27వ వార్డులో రోడ్లను ఆక్రమిస్తున్నారని చెప్పారు. 15వ వార్డులో మోరీలు నిండుకుండలను తలపిస్తున్నాయని ఫిర్యాదు చేశారు. 18వ వార్డులో మోరీల నిర్మాణం, శుభ్రం చేయడం లేదన్నారు. కొత్తగడికి సంబంధించిన 12వ వార్డులో మ్యాన్ హోల్స్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఆర్టిఓ కార్యాలయం సమీపంలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. శివారెడ్డిపేట్ లో డస్ట్ పోసి గుంతలు పూడ్చాలని అడిగారన్నారు. ఒకటవ వార్డులో కల్వర్టు నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. 21వ వార్డులో అనుమతులు లేని డబ్బాలు వేసి రోడ్డు ఆక్రమించి ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. 4వ వార్డులో ఎర్రమట్టి, డస్ట్ వేయించాలని కోరారు. 5వ వార్డులో విద్యుత్ దీపాలు వెలగడం లేదని ధ్వజమెత్తారు. కొత్త కలెక్టరేట్ కార్యాలయం దగ్గర రోడ్డు ఆక్రమిస్తున్నారని ఫిర్యాదు చేశారు. 6వ వార్డులో మహవీర్ ఆసుపత్రికి వెళ్ళే రహదారి నిర్మాణం చేపట్టాలని తెలిపారు. డయల్ యువర్ చైర్ పర్సన్ కార్యక్రమంలో రాజకీయ, అప్రస్తుత విషయాల గురించి ప్రశ్నించరాదని సవినయంగా కోరారు. కాలయాపన కోసమే డయల్ యువర్ చైర్ పర్సన్ కార్యక్రమాన్ని దుర్వినియోగం చేయరాదని విజ్ఞప్తి చేశారు.

## బండి సంజయ్ పాదయాత్ర లో బిసి ఐక్య తను చాటిచెప్పాలి: మున్నూరు కాపు సంఘ రాష్ట్ర కార్యదర్శి కాసెట్టి లక్ష్మణ్




జన్నారం, నవంబర్ 05, ప్రజాపాలన: ఈనెల 7న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ నిర్మల్ జిల్లాలో చేపట్టనున్న ప్రజా సంగ్రామ యాత్ర (పాదయాత్ర) లో అధికసంఖ్యలో పాల్గొన్ని బీసీల ఐక్యతను చాటుకోవాలని మున్నూరు కాపు సంఘ రాష్ట్ర కార్యదర్శి కాసెట్టి లక్ష్మణ్ కోరారు. సోమవారం మండల కేంద్రంలో స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీలు జనాభా లో అదికంగా ఉన్నప్పటికీ రాజ్యాంగ ఫలాలు అనుబవించడంలో వెనకబడి పోయారని పేర్కొన్నారు. రాజ్యాధికారం లో మనవాటా కోసం ఐక్య కార్యాచరణ తో ముందుకు పోవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. పాదయాత్ర సందర్భంగా బీసీ కు సంబంధించిన పలు డిమాండ్ ల తో కూడిన వినతిపత్రం అందజేయాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఉద్యోగ, నిరుద్యోగ ఉపాధి రంగాలలో వెనుకబడి ఉన్న తాము, చట్టసభలలో ప్రాతినిధ్యం లేనందున అభివృద్ధి లో ఆమడదూరంలో నెట్టివేయబడ్డామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కే ఏ నరసింహులు, నారాయణ, చెట్పే ల్లి గంగయ్య, కోడూరు చంద్రయ్య, మామిడి విజయ్, మూల భాస్కర్ గౌడ్, బట్టల లచ్చన్న గౌడ్, శ్రీపద రమేష్, కడాల నరసయ్య, కోడి చుట్టూ రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు పరిష్కరించిన రాష్ట్ర మంత్రి, జడ్పీ చైర్మన్



బోనకల్, డిసెంబర్ 5 ప్రజా పాలన ప్రతినిధి: మండలానికి చెందిన పలువురు రైతులు సాగర్ నీటి సమస్యను పరిష్కరించాలని కోరగా జడ్పీ చైర్మన్ లింగాల కమల్రాజు చొరవతో ఎస్సార్ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చేసిన రాష్ట్ర మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్, దృష్టికి తీసుకెళ్లారు. ఖరీఫ్ సీజన్ అయిపోయినందువలన రబి పంటకు 15 రోజులు నీటి సరఫరా నిలిపివేస్తారనీ మంత్రి అజయ్ కుమార్ వారికి తెలియజేశారు. రైతులు పత్తి పంటను పీకి కొత్తగా మొక్కజొన్న పంట వేసుకోవడానికి సమయం లేదనీ, కాబట్టి మంత్రి ఖమ్మం , నల్లగొండ సీఈవోలతో మాట్లాడగా మూడున్నర టీఎంసీల నీటి సరఫరాకు ఆమోదం తెలిపినారనీ వారు అన్నారు. రైతుల సమస్యలు పై అధికారులకు తెలియజేసినందుకు బోనకల్ మండల రైతు సమన్వయ కమిటీ, మండల కమిటీ తరఫున రాష్ట్ర మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ కి, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ కి రైతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సమత సైనిక్ దళ్ నిజామాబాద్ జిల్లా ఆర్గనైజర్ మార్షల్ కపిల్ కలేవార్



హైదరాబాద్ 5 డిసెంబర్ ప్రజాపాలన:డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నిర్యాణం డిసెంబర్ 6 సందర్భంగా మహా పరినిర్వాణ దినోత్సవం ముంబైలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముంబైలో సమత సైనిక్ దళ్ శిక్షణా శిబిరం మార్షల్ కపిల్ కలేవార్ ఆద్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. శిబిరంలో తెలంగాణ యూనిట్ సైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నిజామాబాద్ జిల్లా సమత సైనిక్ దళ్ ఆర్గనైజర్ మార్షల్ కపిల్ కలేవార్ మాట్లాడుతూ...ప్రతి ఇంట్లో ఒక సమత సైనికుడు ఉండాలి అని అభిప్రాయపడ్డారు. డాక్టర్. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలు, బాబాసాహెబ్ సంస్థలు జీవం పోస్తాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆనాడే సమాజానికి న్యాయం జరుగుతుందని తెలిపారు.

## బుద్వేల్ లో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన చెన్నయ్య



హైదరాబాద్ 4 డిసెంబర్ ప్రజాపాలన: రాజేంద్రనగర్ బుద్వేల్ అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆదివారం నాడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి. చెన్నయ్య. ఆల్ ఇండియా దళిత సంఘాల అధ్యక్షుడు జెపి. రాజు హాజరై అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం చెన్నయ్య మాట్లాడుతూ నేటి యువత అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయాలను అయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చాలని కొందరు చూస్తున్నారని ఆ కుట్రను మన అందరం కలిసి ఐకమత్యంతో ఎదుర్కోవాలని మనవి చేశారు భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని తెలియజేశారు. అనంతరం స్థానిక నేత కార్మికులు చెన్నయ్యను మరియు జె.పి. రాజును శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మన్నె శ్రీధర్ రావు, దాసరి సత్యనారాయణ, బుద్వేల్ అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జనార్ధన్,వైస్ ప్రెసిడెంట్ శ్రీశైలం, విగ్రహ దాత సరికొండ లక్ష్మణరావు ,మల్లెపల్లి మల్లేష్ ప్రధాన కార్యదర్శి యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉప్పల్ డివిజన్లో రూ 84.5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



మేడిపల్లి, డిసెంబర్ 5 (ప్రజాపాలన ప్రతినిధి):ఉప్పల్ డివిజన్లోని హనుమసాయి నగర్ కాలనీలో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మందముల రజితపరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. హనుమసాయి నగర్లో రూ 30 లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులను పూర్తి చేశారు. ఎంతో కాలంగా పెండింగ్లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణానికి కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి రూ. 84. 5లక్షల నిధులను మంజూరు చేయించి సోమవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి తో కలిసి కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మున్సిపల్ ఈ నాగేందర్, డిఈ నిఖిల్ రెడ్డి, జలమండలి మేనేజర్ సత్యనారాయణ, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, గడ్డం రవికుమార్, గరిక సుధాకర్,ఉప్పల్ డివిజన్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వేముల సంతోష్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి మస్కా సుధాకర్, టీఆర్ఎస్ నాయకులు, టిఆర్ఎస్ నాయకులు టామ్ టామ్ వీరేశ్ ,అన్య వెంకటేష్, కాలనీ అధ్యక్షులు కంచెమీద సీను ,దుబ్బ లక్ష్మ రెడ్డి ,అన్వర్ ,శామీర్పేట్ హనుమంత్ రెడ్డి ,కట్ట కృష్ణ రెడ్డి ,జెట్ట కిషోర్ ,బోడిగా మల్లేష్ ,మంద మురళీకృష్ణ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి ,మంద సుమన్ రెడ్డి ,శీను ,కట్ట వెంకట్ రెడ్డి ,కట్ట శ్రీశైలం ,రాధా ,మంజుల ,నర్సింహా రెడ్డి ,శివ రెడ్డి ,అనంత చారి ,శివ గౌడ్ ,గణేష్ ,శేఖర్ గుప్తా ,వెంకటేష్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్రగాయలు



శంకరపట్నం డిసెంబర్ 05 ప్రజాపాలన ప్రతినిధి:శంకరపట్నం మండల కేంద్రంలోని కేశవపట్నం గ్రామానికి చెందిన గుర్రం శంకర్ తన భార్య కనుకమ్మతో ద్విచక్ర వాహనంపై వెళుతుండగా గట్టుదుద్దెనపల్లి వద్ద కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదం లో కనుకమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు 108 సిబ్బంది ఈఎంటి సురేష్, పైలట్ గోపికృష్ణ సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను కరీంనగర్ హాస్పిటల్ తీసుకెళ్లారు.



# హిట్ 2 తో మరోసారి ప్రూవ్ అయిందా?



టాలీవుడ్ లో వున్న యంగ్ హీరోల్లో మాంచి జోష్ తో దూసుకుపోతున్న హీరో అడివి శేష్. గత కొంత కాలంగా రైటర్ హీరోగా తనదైన ప్రత్యేకతను చాటుకుంటూ వరుస విజయాల్ని దక్కించుకుంటున్నాడు. ఇండస్ట్రీలో ప్రత్యేక జోనర్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తూ చాలా మంది దర్శకులకు నిర్మాతలకు కేరాఫ్ అడ్రస్ గా మారిపోయాడు. యాక్షన్ థ్రిల్లర్స్ మర్డర్ మిస్టర్ ఇన్వేస్టిగేటివ్ థ్రిల్లర్ సినిమాలకు అడివి శేష్ ప్రధాన ఆప్షన్ గా నిలుస్తూ వరుస విజయాల్ని దక్కించుకుంటున్న విషయం తెలిసిందే.'క్షణం' నుంచి విభిన్నమైన కథలని ఎంచుకుంటూ వరుస విజయాల్ని దక్కించుకుంటూ ఇండస్ట్రీ వర్గాల దృష్టిని ఆకర్షిస్తున్నాడు. అడివి శేష్ నటించిన లేటెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ 'హిట్ : ద సెకండ్ కేస్'. హీరో నేచురల్ స్టార్ నాని నిర్మించిన ఈ మూవీ రీసెంట్ గా విడుదలై ఫస్ట్ డే ఫస్ట్ షోకే హిట్ టాక్ ని సొంతం చేసుకుంది. తొలి రోజు వరల్డ్ వైడ్ గా రూ. 11 కోట్లకు మించి వసూళ్లని రాబట్టి ట్రేడ్ వర్గాలని విస్మయానికి గురిచేసి హీరోగా అడివి శేష్ స్టామినా ఏంటో ..అతని మార్కెట్ ఏంటో స్పష్టం చేసింది.తాజా వసూళ్లని బట్టి 'హిట్ 2' హీరోగా అడివి శేష్ కెరీర్ లోనే బిగ్గెస్ట్ హిట్ గా నిలవడం ఖాయంగా కనిపిస్తోందని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి. త్వరలో ఈ మూవీని ఆన్ డిమాండ్ మేరకు ఇతర భాషల్లోనూ రిలీజ్ చేయబోతున్నారు.మాస్ కా దాస్ విశ్వక్ సేన్ నటించిన 'హిట్' కు ఫ్రాంఛైజీగా తెరకెక్కిన ఈ మూవీ ఇప్పటి వరకు మంచి టాక్ తో రన్నవుతూ బాక్సాఫీస్ వద్ద సందడి చేస్తోంది. ఇప్పటి వరకు 75 శాతం వరకు రాబట్టిందని ప్రచారం జరుగుతున్న ఈ మూవీ బ్రేక్ ఈవెన్ ని సాధిస్తుందా? అన్నది ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.కానీ గ్రౌండ్ టాక్ మాత్రం భిన్నంగా వినిపిస్తోంది. మండే టెస్ట్ ని అధిగమిస్తే తప్ప 'హిట్ 2' బ్రేక్ ఈవెన్ సాధిస్తుందా? లేదా ? అన్నది చెప్పలేం. ఇక ఇప్పటి వరకు వరుసగా ఆరు హిట్ లని సొంతం చేసుకుని డబుల్ హ్యాట్రిక్ హిట్ వంటి అరుదైన ఫీట్ ని సొంతం చేసుకున్న అడివి శేష్ 'హిట్ 2'తో మరోసారి తన సత్తా ఏంటో నిరూపించాడు. అయితే తను కేవలం మల్టీప్లెక్స్ ఆడియన్స్ ని మాత్రమే ఎట్రాక్ట్ చేయగలడని ఆ వర్గం ప్రేక్షకుల వరకే తను పరిమితం అవుతున్నాడని స్పష్టమవుతోంది.

## భారీ యాక్షన్ కోసం యూరప్ వెళ్లబోతున్న యంగ్ హీరో




కార్తికేయ 2 సినిమా తో సంచలన విజయాన్ని తన ఖాతాలో వేసుకున్న యంగ్ హీరో నిఖిల్ త్వరలో 18 పేజెస్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. కార్తికేయ 2 సినిమా ఇచ్చిన సక్సెస్ జోష్ లో ఉన్న నిఖిల్ తన కొత్త సినిమా స్పై కోసం కాస్త ఎక్కువగానే జాగ్రత్తలు తీసుకుంటూ ఉన్నాడని.. ఎక్కువ కష్టపడేందుకు సిద్ధం అయ్యాడని తెలుస్తోంది.ఇప్పటికే విడుదల అయిన స్పై సినిమా యొక్క గ్లిమ్స్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. తెలుగు లోనే కాకుండా ఇతర భాషల్లో కూడా ఈ సినిమాను విడుదల చేసే విధంగా యూనివర్శిల్ సబ్జెక్ట్ తో ఈ సినిమా రూపొందిస్తున్నట్లు సమాచారం అందుతోంది.తాజాగా చిత్ర యూనిట్ సభ్యుల నుండి అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమా లోని భారీ యాక్షన్ సన్నివేశాల కోసం యూరప్ కు నిఖిల్ ఇంకా ఇతర చిత్ర యూనిట్ సభ్యులు వెళ్లబోతున్నారు. అక్కడ అత్యంత ఖరీదైన యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించబోతున్నారని.. సినిమాలో ఆ సన్నివేశాలు ప్రధాన ఆకర్షణగా ఉంటాయని చెబుతున్నారు. నిఖిల్ గత చిత్రం కార్తికేయ 2 సినిమా తో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు దక్కించుకున్నాడు.

# మలైకా అరోరాతో కన్నీళ్లు పెట్టించారుగా!




బాలీవుడ్ హాట్ బ్యూటీ మలైకా అరోరా తాజా షో 'మూవింగ్ ఇన్ విత్ మలైకా' ఎపిసోడ్లు డిస్నీంహాట్స్టార్ స్ట్రీమింగ్ కి రెడీ అవుతోంది. తాజాగా ఆ షోకి సంబంధించిన ప్రోమో ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఆ ప్రోమో చూస్తుంటే మలైకా గురించి చాలా వ్యక్తిగత విషయాలే పంచుకున్ను తెలుస్తోంది.అంతేనా సోషల్ మీడియాలో ఆకతాయిల కారణంగా మలైకా ఎంతగా మానసిక క్షోభుకు గురైంది అన్న విషయాన్ని సైతం కన్నీటి రూపంలో బయట పెట్టింది. కన్నీరు మున్నీరవుతోన్న మలైకాని.. ఫరాఖాన్ హత్తుకుని ఓదార్చడం ప్రోమోలో సంచలనం రేపుతోంది. ఓ సారి ప్రోవెూలోకి వెళ్తే..ముందుగా మలైకా తనదైన మార్క్ హాట్ బికినీతో ఎంట్రీ అదరగొట్టింది. మలైకా ఎప్పుడొచ్చినా అక్కడ మెరుపులు తథ్యం అనిపిచింది. ఇంతలో క్లోజ్ ఫ్రెండ్స్.. కరీనా కపూర్.. ఫరా ఖాన్ మరియు ఇతరుల మలైకా గురించి తమ అభిప్రాయాల్ని చెప్పుకొచ్చారు. మలైకా కమిట్ మెంట్..డెడికేషన్ ఎలా ఉంటుంది వంటి వాటిపై స్పందించారు.ఇదే ప్రోమోలో మలైకా తన వ్యక్తిగత జీవితం గురించి వ్యాఖ్యలు చేసింది. "నేను ముందుకు వెళ్ళాను. నా మాజీ కూడా వెళ్లాడు. కాబట్టి మీరు (ప్రజలు) కూడా ముందుకు సాగాలి' కోరుకుంటున్నా అంది. మధ్యలో కొన్ని రూడ్ వర్డింగ్ సైతం వాడింది. మధ్య వేలి చూపించి ఎప్పి పట్టించుకోవడం లేదని సూచిస్తుంది. 'బాలీవుడ్ వైవ్స్' విషయంలో జరిగినట్లుగానే ఈ రకమైన రివీల్మెంట్లు ఎక్కువగా ఉంటాయంది.మొత్తానికి మలైకా షో వేదికగా చెలరేగినట్లే కనిపిస్తుంది. ఫుల్ ఎపిసోడ్లో వృత్తి..వ్యక్తిగత జీవితానికి సంబంధించి ఫరాకాన్తో చాలా విషయాలు పంచుకుని ఉంటుందని అభిమానులు గెస్ చేస్తున్నారు. అసభ్య పదజాలానికి అవకాశం ఉంటుందని..వాటికి బీఫ్ తప్పదని అంచనా వేస్తున్నారు. ఇటీవలే మలైకా పెళ్లి కాకుండానే తల్లి అయిందని సోషల్ మీడియా కథనాలు వెడెక్కించిన సంగతి తెలిసిందే. అర్జున్ కపూర్ తో కొన్నాళ్లగా రిలేషన్ షిప్ లో ఉంటోన్న కారణంగా కథనాలకు ఛాన్స్ దొరికింది. అయితే వీటిపై వెంటనే వివరణ ఇవ్వడం జరిగింది. మలైకా గర్భవతి అని వచ్చిన కథనాలపై ఆమె కుటుంబ సభ్యులు సహా అర్జున్ కపూర్ వివరణ ఇచ్చారు.

# క్లాసిక్ అవతార్ తో రాధిక మళ్లీ మ్యాజిక్ చేస్తుందా?




సిద్ధూ జొన్నలగడ్డ హీరోగా నటించిన 'డీజే టిల్లు' మూవీతో ఒక్కసారిగా లైమ్ లైట్ లోకి వచ్చిన హీరోయిన్ నేహా శెట్టి. ఈ మూవీలో రాధిక పాత్రలో తనదైన మార్కు నటనతో ఆకట్టుకుని మంచి మార్కులు కొట్టేసింది. టిల్లుని నమ్మించి మోసం చేస్తూ అతన్ని ముప్పుతిప్పలు పెట్టే రాధికగా నేహా శెట్టి మంచి పేరు తెచ్చుకుంది. తన పుట్టిన రోజు నేడు. వెర్సటైల్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ డైరెక్షన్ లో పూరి ఆకాష్ హీరోగా నటించిన 'మెహబూబా' మూవీతో టాలీవుడ్ లోకి ప్రవేశించింది.తొలి ప్రయత్నం ఫ్లాప్ కావడంతో తెలుగులో తన అదృష్టాన్ని పరీక్షించుకోవడం మొదలు పెట్టింది. సందీప్ కిషన్ తో చేసిన 'గల్లీ రౌడీ' కూడా తనకు హిట్టివ్వకపోవడంతో 'డీజే టిల్లు'ని నమ్ముకుంది. సిద్దూ జొన్నలగడ్డతో లిప్ లాక్ లకు కూడా రెడీ అయిపోయి నెగెటివ్ పాత్ర అయినా సరే హిట్టు కోసం వెనకాడకుండా ఓకే చేసి 'డీజే టిల్లు'తో తొలి హిట్ ని తన ఖాతాలో వేసుకుంది. రాధిక పాత్రలో నటించి మంచి గుర్తింపుతో పాటు సూపర్ హిట్ ని దక్కించుకుంది.ప్రస్తుతం 'ఆరెక్స్100' హీరో కార్తికేయ గుమ్మకొండతో కలిసి నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'బెదురులంక 2012'లో నటిస్తోంది. లక్కీ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై రవీంద్ర బెనర్జీ నిర్మిస్తున్న ఈ మూవీని క్లాక్స్ తెరకెక్కిస్తున్నాడు. గమ్మత్తైన కాన్సెప్ట్ తో యుగాంతం నేపథ్యంలో సాగు ఓ టిపికల్ స్టోరీగా ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు.రీసెంట్ గా హీరో కార్తికేయ ఫస్ట్ లుక్ ని రివీల్ చేస్తూ కాన్సెప్ట్ నేపథ్యంలో మోషన్ పోస్టర్ ని మేకర్స్ విడుదల చేశారు. సరికొత్త నేపథ్యంలో సాగే ఈ మోషన్ పోస్టర్ ప్రేక్షకుల్ని అమితంగా ఆకట్టుకుని సినిమాపై అంచనాల్ని పెంచేసింది.తాజాగా సోమవారం హీరోయిన్ నేహాశెట్టి పుట్టిన రోజు సందర్భంగా మేకర్స్ తన ఫస్ట్ లుక్ ని విడుదల చేశారు. ఈ సినిమాలో సంప్రదాయ చీరకట్టులో క్లాసిక్ అవతార్ లో కనిపిస్తున్న ఆధునిక అమ్మాయిగా నేహాశెట్టి పాత్ర వుంటుందని ఫస్ట్ లుక్ ని బట్టి అర్థమవుతోంది. కార్తికేయ ఫస్ట్ లుక్ లో అల్ట్రా మోడ్రన్ యువకుడిగా కనిపిస్తే నేహాశెట్టి మాత్రం క్లాసిక్ అవతార్ లో కనిపిస్తూ షాకిస్తోంది. ఈ ఇద్దరు ఖచ్చితంగా ఈ మూవీతో మ్యాజిక్ చేయడం ఖాయం అని మేకర్స్ చెబుతున్నారు. కామెడీ హ్యూమన్ ఎమోషన్స్ నేపథ్యంలో సాగే ఈ మూవీ ప్రస్తుతం చిత్రీకరణ దశలో వుంది. స్వర బ్రహ్మ మణిశర్మ ఈ మూవీకి సంగీతం అందిస్తున్నారు. కంటెంట్ ప్రధానంగా సాగే కాన్సెప్ట్ ఓరియెంటెడ్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా ఈ మూవీని దర్శకుడు క్లాక్స్ తెరకెక్కిస్తున్నాడు.

# పవన్ - ప్రభాస్ మల్టీస్టారర్ పాజిబులేనా?




టాలీవుడ్ అయినా బాలీవుడ్ అయినా ఫ్యాన్ వార్ అనేది ఎప్పుడూ ఉండేదే. కానీ ఇటీవలి కాలంలో వైరానికి అతీతంగా స్టార్లంతా ఒకరితో ఒకరు కలిసిపోయి ఒకరికొకరు సహకరించుకుంటూ పాన్ ఇండియా హిట్లు కొట్టాలని తపిస్తున్న తీరు ఆశ్చర్యపరుస్తోంది. ఇకపోతే పవర్ స్టార్ పవన్ కల్యాణ్.. రెబల్ స్టార్ ప్రభాస్ ఫ్యాన్స్ మధ్య భీమవరం సహా ప.గో జిల్లాలో ఫ్యాన్ వార్ గురించి తెలిసిందే. ఒకానొకప్పుడు 144 సెక్షన్ విధించాల్సొచ్చిందంటే అర్థం చేసుకోవాలి.అయితే దీనర్థం పవర్ స్టార్ అంటే రెబల్ స్టార్ కి కోపమా? పగ ప్రతికారమా? అంటే అబ్బే అలాంటివేవీ వీళ్ల మధ్య ఉండవు. అవి అభిమానుల్లో ఒక సెక్షన్ సృష్టించే రాజకీయ పన్నాగాలుగానే చూడాల్సి ఉంటుందని చాలా సందర్భాల్లో ప్రూవ్ అయ్యింది. అది ఒక ఎమోషనల్ ఘట్టంగా మాత్రమే చూడాలి.పవన్ విజయం సాధిస్తే ప్రభాస్ అభినందిస్తాడు. ప్రభాస్ విజయశిఖరాల్ని అధిరోహిస్తే పవన్ దానిని ఆస్వాధిస్తానని అంటాడు. అలాంటి స్నేహానుబంధం వారి మధ్య ఉంది. కానీ ఫ్యాన్స్ మధ్య అనూహ్య గడబిడ దేనికోసం? అన్నది ఎవరికీ అర్థం కాదని కొందరు విశ్లేషిస్తుంటరు.ఇప్పుడు సాహెూ ఫేం సుజీత్ కి పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అవకాశం ఇచ్చారు. ప్రభాస్ నటించిన భారీ చిత్రం సాహెూ ఫ్లాపైనా టెక్నికల్ గ్లింప్స్ పై ప్రశంసలు కురిసాయి. ఒక్క సినిమా కిడ్ ఇంతటి భారీ సినిమాని ఎలా హ్యాండిల్ చేసాడు? అన్న సందేహాలు అందరికీ ఉన్నాయి. కానీ సుజీత్ అసామాన్యుడు! అని నిరూపిస్తూ ఇప్పుడు ఏకంగా పవర్ స్టార్ పవన్ కల్యాణ్ తోనే సినిమాని లాంచ్ చేయించాడు.పవన్- సుజీత్ కాంబినేషన్ లో డీవీవీ దానయ్య నిర్మించే సినిమా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కనుంది. ఈ సందర్భంగా పవర్ స్టార్ కు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు. సాహూ- రన్ రాజా రన్ చిత్రాల దర్శకుడు సుజీత్ తో పవర్స్టార్ అరుదైన కలయిక సర్వత్రా ఉత్కంఠను కలిగిస్తోంది.

# వారితో పోలిస్తే నాని ప్రొడ్యూసర్ గా హిట్టేనా?



టాలీవుడ్ లో చాలా వరకు హీరోలు సినిమాలు చేస్తూనే నిర్మాతలుగానూ తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. అయితే పూర్తి స్థాయి నిర్మాతలుగా కాకుండా నచ్చిన సినిమాలకు సహ భాగస్వాములుగా మాత్రబు వ్యవహరిస్తున్నారు. చిరంజీవి రామ్ చరణ్ కొణిదెల ప్రొడక్షన్స్ పై మహేష్ బాబు జీఎంబీ ఎంటర్ టైన్ మెంట్ పై రవితేజ ఆర్. టి టీమ్ వర్క్స్ బ్యానర్ తో .. ఇలా పలువురు హీరోలు తాము నటిస్తున్న సినిమాలకు తమ బ్యానర్ లని పెట్టుకుని సహ నిర్మాతలుగా మాత్రమే వ్యవహరిస్తున్నారు. కానీ నేచురల్ స్టార్ నాని మాత్రం ఇతర హీరోలకు పూర్తి భిన్నంగా వ్యవహరిస్తూ వాల్ పోస్టర్ సినిమా బ్యానర్ పై సోలో నిర్మాతగా సినిమాలు నిర్మించడం మొదలు పెట్టాడు. అ! అంటూ సరికొత్త సినిమాతో నిర్మాణ రంగంలోకి ప్రవేశించిన నాని అదే పంథాలో వరుసగా సినిమాలు చేస్తున్నాడు. తొలి సినిమా ప్రయోగం అనిపించుకుందే కానీ ఆశించిన స్థాయిలో కమర్షియల్ సక్సెస్ ని అందించలేకపోయింది. ఆ తరువాత మాస్ కాదాస్ విశ్వక్ సేన్ హీరోగా శైలేష్ కొలను ని దర్శకుడిగా పరిచయం చేస్తూ నిర్మించిన హిట్ మంచి విజయాన్ని అందించింది.అయితే హీరో నానికి నిర్మాతగా తొలి కమర్షియల్ సక్సెస్ ని మాత్రం హిట్ 2 అందించిందని తెలుస్తోంది. ఫస్ట్ డే ఫస్ట్ షోతో హిట్ టాక్ ని సొంతం చేసుకున్న ఈ మూవీ వరల్డ్ వైడ్ గా తొలి రోజు రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టింది. త్వరలో యుఎస్ మార్కెట్ లో వన్ మిలియన్ మార్కుని దాటబోతోంది. తెలుగులో హిట్ 2 సక్సెస్ టాక్ ని సొంతం చేసుకోవడంతో ఈ మూవీని ఇతర భాషల్లో డబ్బింగ్ కోసం అడుగుతున్నారట.ఇది నానికి అదనపు ప్రాఫిట్ ని అందించబోతోందని తెలుస్తోంది. ఇతర హీరోలు సహ నిర్మాతలుగా పేర్లు వేసుకుంటూ నిర్మాణంలో నామ మాత్రంగా వుంటుంటే నాని మాత్రం వారికి భిన్నంగా పూర్తి స్థాయి నిర్మాతగా వరుస సినిమాలని నిర్మిస్తుండటమే కాకుండా హిట్ 2తో కమర్షియల్ విజయాన్ని దక్కించుకోవడం విశేషం. దీంతో నాని కమర్షియల్ ప్రొడ్యూసర్ గా హిట్టయినట్టే అంటున్నారు.



Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989